కింద పడ్డానని ఆగిపోకు,
తిరిగి ప్రయత్నం చేస్తే
విజయం నీదే

- అబ్దుల్ కలాం


# DD9 వార్త

తెలుగు దినపత్రిక

www.dd9vaartha.com

సంపుటి : 01 సంచిక : 167 మంగళవారం, 03, ఫిబ్రవరి 2026, పేజీలు - 06 వెల : 3/-


## సజ్జనార్ పక్షపాతంగా వ్యవహరిస్తున్నారు

**హైదరాబాద్ :** ఫోన్ ట్యాపింగ్ విచారణ పూర్తి కాకముందే.. అది అక్రమం అని సజ్జనార్ ప్రకటించడం చట్ట విరుద్ధం అని బీఆర్ఎస్ కీలక నేత హరీష్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ సీపీ, సిట్ చీఫ్ అయిన సజ్జనార్ పక్షపాతంగా వ్యవహరిస్తున్నారని విమర్శిం చారు. పోలీసుల పని దర్యాప్తు మాత్రమేనని, తీర్పులు ఇవ్వడం కాదని హరీష్ రావు హితవు పలికారు .ఫోన్ ట్యాపింగ్ అక్రమమా, సక్రమమా అనేది న్యాయస్థానం నిర్ణయిస్తు ందని, ముందే తీర్పు ఇచ్చే అధికారం సిట్ చీఫ్‌కు ఎవరిచ్చారని ప్రశ్నించారు సిట్ చీఫ్ హోదాలో ఉన్న సజ్జనార్ పక్షపాతంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. కేసీఆర్‌ను కనీసం ప్రతిపక్ష నేతగా కూడా సజ్జనార్ గుర్తించడం లేదన్నారు. సిట్ చీఫ్ రాజకీయ ప్రకటనలు చేస్తున్నారని, అలాంటి పనులు చేయడం మానుకోవాలని సూచించారు.

## మోదీ నాకు గొప్ప స్నేహితుడు..
## భారత్‌పై ప్రతీకార టారీఫ్‌లు తగ్గిస్తున్నా..!



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 02 :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన దూకుడు తగ్గించి భారత్ పట్ల స్నేహహస్తం చాటుతున్నారు. ఈమధ్యే యూరోపియన్ యూనియన్, భారత్ మధ్య స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందం కుదరడంతో కంగుతిన్న ట్రంప్.. వెనక్కి తగ్గారు. సోమవారం ప్రధాని నరేంద్ర మిగతా2లో...

## భారత్ సరిహద్దుల్లోకి
## చైనా చొరబాట్లు

**ఆర్మీ మాజీ చీఫ్ నరవణె పుస్తకంలో వెల్లడి**

**సభలో మాట్లాడకుండా అడ్డుకున్నారు: రాహుల్**




## బుల్లెట్ ట్రైన్ హబ్‌గా
# హైదరాబాద్

**బుల్లెట్ ట్రైన్ల కేటాయింపులపై మంత్రి అశ్వినీ వైష్ణవ్**



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 02 :** బుల్లెట్ ట్రైన్‌కు హైదరాబాద్ మహా నగరం హబ్‌గా మారుతుందని రైల్వే, ఐటీ శాఖల మంత్రి అశ్వినీ వైష్ణవ్ స్పష్టం చేశారు.బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి కేటాయించిన రైల్వే ప్రాజెక్టులతోపాటు నిధుల కేటాయింపులను వివరించారు. సోమవారం న్యూఢిల్లీలో మంత్రి అశ్వినీ వైష్ణవ్ విలేకర్లతో మాట్లాడుతూ.. తెలంగాణలో రైల్వే ప్రాజెక్టులకు రూ.5,454 కోట్ల నిధులు మిగతా2లో...

## అడ్డంగా సంపాదించి..అధికార దుర్వినియోగం చేసి
# వేలకోట్లు కూడాబెడితే ప్రశ్నించవద్దా...?

**వేలకోట్లు కూడాబెడితే ప్రశ్నించవద్దా...?**

**బిఆర్ఎస్ నేతల తీరుపై మండిపడ్డ సిఎం రేవంత్**

**రావినారాయణరెడ్డి లాంటి నేతలు అరుదని కితాబు**



**హైదరాబాద్,ఫిబ్రవరి 02 :** తెలంగాణలో పదవులన్నీ కేసీఆర్ కుటుంబం అనుభవించి, అక్రమంగా సంపాదించిందని సిఎం రేంవత్ రెడ్డి అన్నారు. వందల ఎకరాల ఫామ్‌హౌస్‌లు, వేల కోట్ల వ్యాపారాలు మీకెలా వచ్చాయి..? బీఆర్ఎస్ నేతలు చేయాల్సిన తప్పులన్నీ చేశారు. నేరాలు చేస్తాం.. ప్రశ్నించవద్దని మీరెలా అంటారు? అక్రమ మార్గాలు ఎంచుకున్నప్పుడు ప్రజాస్వామ్యబద్ధంగా విచారణ తప్పదని సీఎం స్పష్టం చేశారు. రావినారాయణ రెడ్డి స్మారక కార్యక్రమంలో సిఎం మాట్లాడారు. రావి నారాయణరెడ్డి స్ఫూర్తితో తాము పనిచేస్తున్నామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. అమరవీరుల స్మారక ట్రస్టు ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రావి నారాయణరెడ్డి పురస్కారాన్ని జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి సీఎం ప్రదానం చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు. నిజాం పాలకులకు వ్యతిరేకంగా రావి నారాయణరెడ్డి పోరాటం చేశారు. నాడు ప్రజల కష్టాలు, రాచరిక పోకడలు, అరాచక చర్యలపై పోరాడారు. 500 ఎకరాల భూమిని మిగతా2లో...




## తిరుమల లడ్డూపై
## ఎందుకు మాట్లాడరు

**- వైకాపా ట్రాప్‌లో పడకండి**

**- పార్టీ శ్రేణులకు జనసేనాని హితవు**

**మంగళగిరి,ఫిబ్రవరి 02 :** జనసేన పార్టీ జనరల్ బాడీ సమావేశం వేదికగా పార్టీ అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పార్టీ నేతలపై అసహనం వ్యక్తం చేశారు. ముఖ్యంగా తిరుమల లడ్డూ వ్యవహారం గురించి వైసీపీ చేస్తున్న విమర్శల ధాటిని తిప్పికొట్టడంలో నేతలు విఫలమవుతున్నారని ఆయన అన్నారు. మంగళగిరిలోని పార్టీ మిగతా2లో...

## కులం కాదు..
## గుణం చూసి ఓటేయండి

**- మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్నాం**

**- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత**



**హైదరాబాద్,ఫిబ్రవరి 02 :** మున్సిపల్ ఎన్నికల్లో కులం కాదని.. గుణం చూసి ఓటేయాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పిలుపునిచ్చారు. పైసలు కాదని.. పని చేసేవారికి ఓటు వేయాలని సూచించారు. మంచి అభ్యర్థులు ఏ పార్టీ నుంచి పోటీ చేసినా ఓటు వేయాలని కోరారు. తెలంగాణ జాగృతి మిగతా2లో...

## సర్పంచ్ ఎన్నిక కోసం....
# కన్నకూతురు బలి

**ముగ్గురు సంతానం నిబంధనతో ఒకరిని చంపేసిన తండ్రి**

**బాలిక హత్యను ఛేదించిన నిజామాబాద్ పోలీసులు**




# సిట్ చీఫ్ సజ్జన్నార్ వ్యాఖ్యలు సరికాదు

**● చట్టవిరుద్ధ ఫోన్ ట్యాపింగ్ అని ఎలా ప్రకటిస్తారు**

**● ఇది పోలీస్ మాన్యువల్‌కు వ్యతిరేకం అని తెలియదా..?**

**● కెసిఆర్ విచారణ తరవాత ఘటనపై హరీష్ రావు అభ్యంతరం**



**హైదరాబాద్,ఫిబ్రవరి 02 :** చట్టవిరుద్ధ ఫోన్ ట్యాపింగ్ కేసులో కెసిఆర్ విచారణ ముగిసిందని నగర పోలీస్ కమిషనర్, సిట్ ఇన్‌ఛార్జ్ సజ్జనార్ చేసిన ప్రకటనపై మాజీ మంత్రి హరీశ్‌రావు సీరియస్ అయ్యారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం విచారణలోనే ఉన్నప్పుడే ఇల్లీగల్ అని ఎలా తేల్చేశారని ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ ఇల్లీగల్ అవునా కాదా అనేది ఇండియన్ టెలిగ్రాఫ్ చట్టం నిర్ణయించాల్సి ఉంటుందని తెలిపారు. ఈ మిగతా2లో... వ్యాఖ్యలను కోర్టు ధిక్కరణ కింద పరిగణించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఫోన్ ట్యాపింగ్ అంశంపై విచారణ కొనసాగుతున్న దశలోనే దీనిని అక్రమంగా పేర్కొనడం చట్ట విరుద్ధమని హరీశ్‌రావు తెలిపారు. కానీ ఈ తరహా వ్యాఖ్యలు సిట్ చీఫ్ సజ్జనార్ చేయడం తీవ్ర ఆందోళన కలిగిస్తుందని విమర్శించారు. రాజ్యాంగబద్ధమైన ప్రజాస్వా మ్యంలో న్యాయస్థానం తుది తీర్పు ఇచ్చే వరకు ఏ ఆరోపణను కూడా నేరంగా పరిగణించ కూడదన్నది స్థిరమైన న్యాయసూత్ర మని ఆయన స్పష్టం చేశారు. ఇది రాజ్యాంగంలోని ఆర్టికల్ 21లో భాగమైన డాక్టరిన్ ఆఫ్ ప్రిజంప్షన్ ఆఫ్ ఇన్నోసెన్స్ చెబుతుందని తెలిపారు. దర్యాప్తు చేయడమే పోలీసుల బాధ్యత తప్ప.. తీర్పు చెప్పే అధికారం వారికి లేదని వ్యాఖ్యానించారు..ఫోన్ ట్యాపింగ్ చట్టబద్ధమా? కాదా అన్నది భారత టెలిగ్రాఫ్ చట్టంలోని సెక్షన్ 5(2), ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ యాక్ట్ అలాగే పీయూసీఎల్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో సుప్రీంకోర్టు నిర్దేశించిన మార్గదర్శకాలకు మిగతా2లో..మిగతా2లో...

## ఫోన్ ట్యాపింగ్ దుశ్చర్యలు
## బయటపడాల్సిందే...

**- దోషులు ఎవరో తేల్చాల్సి ఉంది**

**- ఎవరిపైనా కక్షసాధింపు చర్యలు లేవు**

**- మంత్రి శ్రీధర్ బాబు స్పష్టీకరణ**



**హైదరాబాద్,ఫిబ్రవరి 02 :** ఫోన్ ట్యాపింగ్ కేసుపై ఐటీ, పరిశ్ర మల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మిగతా2లో...

# గ్యారెంటీల పేరుతో ఓట్లు దండుకున్న కాంగ్రెస్

**బూటకపు హామీలు - మోసపూరిత వాగ్దానాలు**

**ఛార్జ్‌షీట్ విడుదల చేసిన బిజెపి చీఫ్ రామచంద్రరావు**



**హైదరాబాద్,ఫిబ్రవరి 02 :** గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ ఓట్లు దండుకున్నదే కానీ ప్రజలకు చేసిందేమీ లేదని తెలంగాణ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు విమర్శించారు. ఈ మేరకు రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై రాంచందర్ రావు నిప్పులు చెరిగారు. సోమవారం హైదరాబాద్‌లోని హోటల్ పీపుల్స్ ప్లాజాలో 'బూటకపు హామీలు – మోసపూరిత వాగ్దానాలు' అంటూ కాంగ్రెస్ అరాచక, అవినీతి పాలనపై తెలంగాణ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు ఛార్జ్‌షీట్ విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ బూటకపు హామీలు, మోసపూరిత వాగ్దానాలు, సేవ్ తెలంగాణ, ఓట్ బీజేపీ థీమ్‌తో ఈ ఛార్జ్ షీట్‌ను విడుదల చేశామన్నారు. రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్ ఇవ్వలేని పరిస్థితుల్లో రేవంత్ ప్రభుత్వం ఉండటం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. ఉస్మానియా యూనివర్సిటీకి రూ.1000 కోట్లు ఇస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారని.. కానీ నేటికి ఒక్క పైసా మిగతా2లో...

# మేడారం జాతర విజయవంతం

**ఊహించిన దానికన్నా పెరిగిన భక్తుల రాక:మంత్రి సీతక్క వెల్లడి**



**ములుగు,ఫిబ్రవరి 02 :** మేడారం సమక్క – సారక్క అమ్మవార్ల మహా జాతర విజయ వంతం అయిందని తెలంగాణ పంచాయ తీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ(సీతక్క) పేర్కొన్నారు. జాతరకు అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ.. భక్తులకు చిన్న చిన్న అసౌకర్యాలు కలిగినందుకు చింతిస్తున్నామన్నారు. వీవీఐపీల తాకిడి వల్లే ట్రాఫిక్ జామ్ అయిందని చెప్పుకొచ్చారు. సమ్మక్క – సారలమ్మ అమ్మవార్లతో తమకు భావోద్వేగ బంధం ఉందని మంత్రి సీతక్క మిగతా2లో...

# గ్యారెంటీల పేరుతో ఓట్లు దండుకున్న కాంగ్రెస్

(మొదటి పేజీ తరువాయి)

కూడా ఇవ్వలేదని గుర్తు చేశారు. ఆరోగ్య శ్రీ పథకం కింద వేల కోట్ల రూపాయిల బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు. రాష్ట్రంలో విద్య, వైద్యం పూర్తిగా కుంటుపడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇచ్చిన వాగ్దానాల్లో ఏ ఒక్కటీ సంపూర్తిగా అమలు కాలేదన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు నేరుగా లబ్దిదారులకు అందుతున్నాయని.. తద్వారా లక్షలాది మంది లబ్ది పొందుతున్నారని వివరించారు. షో పుటప్ తప్పు.. రాష్ట్రంలో ఒక్క ఇందిరమ్మ ఇల్లు లేదంటూ రేవంత్ ప్రభుత్వంపై మండిపడ్డారు. ఓట్ల కలెక్షన్ల కోసమే ఇందిరమ్మ ఇళ్లు అంటూ ఎద్దేవా చేశారు. మున్సిపాలిటీలకు చేసిందేమిటో చెప్పాలంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా ఆయన నిలదీశారు. 7 మున్సిపల్ కార్పొరేషన్లలో టాక్సీల పేరు మీద భారీ కుంభకోణం జరుగుతోందని విమర్శించారు. దీనిలో రూ. 250 కోట్లకుపైగా కుంభకోణం జరిగిందని వివరించారు. మున్సిపాలిటీలకు వచ్చే నిధుల్లో ప్రతి పైసా కేంద్ర ప్రభుత్వం నుంచి వస్తున్నవేనని గుర్తు చేశారు. రాష్ట్రంలో రహదారులన్నీ అధ్వానంగా మారాయని.. నిత్యం రోడ్డు ప్రమాదాల వల్ల అనేక మంది మరణిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో క్రైమ్ విపరీతంగా పెరిగిపోయిందంటూ ఆందోళన వ్యక్తం చేశారు. లా అండ్ ఆర్డర్ పూర్తిగా విఫలం అయిందన్నారు. డ్రగ్స్‌కు కేంద్రంగా తెలంగాణ మారిపోయిందంటూ మండిపడ్డారు. హిందూ దేవాలయాలపై దాడులు పెరుగుతున్నాయన్నారు. చివరకు దేవాలయాల భూములు రియల్ ఎస్టేట్ వ్యాపారంగా మారుతున్నాయని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం.. కమిషన్, కాంట్రాక్ట్, కరప్షన్ ప్రభుత్వమని అభివర్ణించారు. ఇది 40 పర్సెంట్ కమిషన్ ప్రభుత్వమని వ్యంగ్యంగా అన్నారు. తమ ఫోన్లు ట్యాపింగ్ చేసి.. తమపైనే కేసులు పెట్టారని మండిపడ్డారు. ఫోన్ ట్యాపింగ్ చేయవలసిన అవసరం ఎందుకొచ్చిందంటూ ఆయన సందేహం వ్యక్తం చేశారు. తొలుత బీజేపీ నేతల ఫోన్లనే ట్యాపింగ్ చేశారని గుర్తు చేశారు. సేవ్ తెలంగాణ.. ఓట్ బీజేపీ నినాదంతో ప్రజల్లోకి వెళ్తామని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. ప్రజలు ఆలోచించాలని, గతంలో రెండు పార్టీలకు అవకాశం ఇచ్చారని.. ఒకసారి బీజేపీకి కూడా అవకాశం ఇవ్వండంటూ టీ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు విజ్ఞప్తి చేశారు.

# సర్పంచ్ ఎన్నిక కోసం... కన్నకూతురు బలి

## ముగ్గురు సంతానం నిబంధనతో ఒకరిని చంపేసిన తండ్రి

## బాలిక హత్యను ఛేదించిన నిజామాబాద్ పోలీసులు

**నిజామాబాద్,ఫిబ్రవరి 02 :** పంచాయితీ ఎన్నికల కోసం ఓ తండ్రి కన్నకూతురునే బలితీసుకున్నాడు. కంటికి రెప్పలా చూసుకోవాల్సిన కన్న తండ్రి తన స్వార్థం కోసం అభం శుభం తెలియని ఆరేళ్ల కూతురిని హత్య చేసిన సంఘటన కలకలం రేపుతోంది. ఈ సంఘటన నిజామాబాద్‌లో వెలుగు చూసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మహారాష్ట్ర నాందేడ్ జిల్లా ముఖేడ్ తాలూకా కేరూర్‌కు చెందిన పాండురంగ, త్వరలో జరగబోయే పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేయడానికి సన్నాహాలు చేసుకుంటు న్నాడు. అయితే, ముగ్గురు పిల్లలు ఉంటే పోటీకి అనర్హత ఉందని పాండురంగ దారుణమైన నిర్ణయం తీసుకున్నాడు. తన ఆరేళ్ల పెద్ద కూతురు ప్రాచీని బైక్‌పై తీసుకొచ్చి నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం ఎఆర్‌పి శివారులో కాలువలో పడేసి చంపేశాడు. కెనాల్‌లో మృతదేహాన్ని చూసిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు పాప మృతదేహాన్ని బయటకు తీసి.. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు. విచారణలో కన్న తండ్రే హంతకుడని తేలింది. పాండురంగ్‌తో పాటు అతనికి సహకరించిన గణేళిష్ షిండేను అరెస్ట్ చేశారు. బాలికను తీసుకువచ్చేందుకు ఉపయోగించిన బైక్, మూడు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు నిజామాబాద్ సీపీ సాయి చైతన్య తెలిపారు. ఈ కేసులో మృతురాలు తండ్రి పాండురంగతో పాటు కేరూరు సర్పంచ్ గణేళిష్ ను పోలీసులు అరెస్ట్ చేశారు.



# తిరుమల లడ్డూపై ఎందుకు మాట్లాడరు

(మొదటి పేజీ తరువాయి)

కార్యాలయంలో జరిగిన ఈ కీలక సమావేశంలో పవన్ కళ్యాణ్.. పార్టీ ఎమ్మెల్యేలు, మంత్రులు, పీఏసీ సభ్యుల తీరుపై ఘాటుగా స్పందించారు. తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంపై ఇంత జరుగుతున్నా ఒక్కరూ ఎందుకు మాట్లాడటం లేదన్నారు. అన్నింటికీ నేనే సమాధానం చెప్పాలా అన్నారు. అలాంటప్పుడు మీరు ఎమ్మెల్యే లుగా, మంత్రులుగా ఎందుకు ఉన్నట్టు అని పవన్ ప్రశ్నించారు.వైసీపీ నేతలు వ్యక్తిగత దూషణలకు దిగుతారని, అప్రమత్తంగా ఉండి వారి కుతంత్రాలను తిప్పికొట్టాలని సూచించారు. నేతల వ్యక్తిగత వ్యవహా రాల వల్ల పార్టీకి నష్టం కలగకూడదని, సిద్ధాంత పరంగా, సబ్జెక్ట్ పరంగా మాత్రమే మాట్లాడాలని స్పష్టం చేశారు. సమావేశం అనంతరం మంత్రి నాదెండ్ల మనోహర్ మీడియాతో మాట్లాడుతూ పార్టీ భవిష్యత్ కార్యాచరణను వివరించారు. తిరుమల లడ్డూ అపవిత్రత, కేంద్ర బ్జడెట్ అంశాలపై సుదీర్ఘంగా చర్చించి తీర్మానాలు చేశామని వెల్లడించారు. జగన్ హయాంలో శ్రీవారి సొమ్ము రూ. 233 కోట్లు కొల్లగొ ట్టారని ఆరోపించారు.

మార్చి 14 నపార్టీ ఆవిర్భావ దినోత్సవం లోపు పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పూర్తి చేస్తామని తెలిపారు. 32 మందితో క్రమశిక్షణ కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు, అలాగే పొలిటికల్ కమిటీని పునరుద్ధరిస్తున్నట్లు తెలిపారు. పార్టీ నేత, ఎమ్మెల్యేఆరవ వివాదంపై చర్చించామని, కమిటీ రిపోర్ట్ ఆధారంగా కఠిన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు.

# సిట్ చీఫ్ సజ్జన్నార్ వ్యాఖ్యలు సరికాదు

(మొదటి పేజీ తరువాయి)

అనుగుణంగా ఉందో లేదో న్యాయస్థానమే నిర్ణయించాల్సి ఉంటుందని హరీశ్‌రావు స్పష్టం చేశారు. కానీ కేసీఆర్ సిట్ విచారణ పూర్తయ్యిందని చేసిన అధికారిక ప్రకటనలోనే అక్రమమం అని తేల్చడం సరికాదని అన్నారు. సిట్ చీఫ్ సజ్జనార్ వ్యాఖ్యలు దర్యాప్తు ఫలితంపై ముందస్తు అభిప్రాయంతో ఉన్నట్లు కనిపిస్తున్నాయని హరీశ్‌రావు తెలిపారు. ఇది ఆలిండియా సర్వీసెస్ (కండక్ట్) రూల్స్ 1968కు విరుద్ధమని అన్నారు. మాజీ సీఎం, ప్రతిపక్ష నాయకుడికి సంబంధించి రాజకీయంగా సున్నితమైన అంశంలో ఇలాంటి వ్యాఖ్యలు రావడం ద్వారా దర్యాప్తులో నిష్పక్షపాతత్వంపై అనుమానాలను కలిగిస్తున్నాయని తెలిపారు. విచారణకు ముందే తప్పు జరిగిందనే భావన కలిగించేలా చేసిన ప్రకటనలు ప్రజలకు న్యాయవ్యవస్థపై ఉన్న విశ్వాసాన్ని దెబ్బతీస్తాయని అన్నారు. పోలీస్ కమ్యూనికేషన్లను రాజకీయ కథనాలను బలపరిచేందుకు ఉపయోగించ రాదని స్పష్టం చేశారు. దర్యాప్తు సంస్థలు స్వతంత్రంగా, వృత్తిపరంగా చట్ట పరిధిలోకి లోబడే పనిచేయాలని హరీశ్‌రావు సూచించారు. పోలీసుల ప్రకటనల ద్వారా కాకుండా తీర్పులను కోర్టులు ఇవ్వాలని అన్నారు. రాజ్యాంగ పరిమితులను దర్యాప్తు సంస్థలు విస్మరిస్తే ప్రజాస్వామ్యం నిలవదని హెచ్చరించారు. ప్రతిపక్ష నేతగా కేసీఆర్‌ను సిట్ చీఫ్ ఎందుకు గుర్తించడం లేదని ఆయన ప్రశ్నించారు. ఈ మేరకు తన ఎక్స్ ఖాతాలో హరీష్‌రావు ఒక పోస్టు పెట్టారు. పోలీసులకు దర్యాప్తు బాధ్యత మాత్రమే అప్పగించబడిందని, విచారణ దశలో ఏదైనా చర్యను చట్టవిరుద్ధమని ప్రకటించడానికి పోలీసులు న్యాయమూర్తులో లేదా న్యాయనిర్ణేతలో కాదని పేర్కొన్నారు.

# ఫోన్ ట్యాపింగ్ దుశ్చర్యలు బయటపడాల్సిందే

(మొదటి పేజీ తరువాయి)

కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు సోమవారం హైదరాబాద్‌లో మీడియాతో ఆయన మాట్లాడుతూ.. చట్టం తన పని తాను చేస్తుందని స్పష్టం చేశారు. భార్యాభర్తల సంభాషణలు వినే దుశ్చర్యకు పాల్పడితే విచారణ జరపాలా వద్దా అని ప్రశ్నించారు. తప్పుచేసి మాపైనే అభియోగాలు మోపుతున్నారని ధ్వజమెత్తారు. సీఎం రేవంత్ రెడ్డికి ఎవరి మీదా కక్ష సాధింపు ఆలోచన లేదని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం రాష్ట్రానికి చెడ్డపేరు తెచ్చిందన్నారు. సాధారణంగా ఉగ్రవాదులు, ఆటంకవాదుల ఫోన్లను ట్యాప్ చేస్తారని.. కానీ ఇక్కడ నాయకులు, జడ్జిలు, వ్యాపారవేత్తల ఫోన్లనే ట్యాప్ చేశారని చెప్పారు. ఆధారాలు లభించిన నేపథ్యంలో విచారణ జరుగుతోందని తెలిపారు.ఫోన్ ట్యాపింగ్ ఎవరు చేశారు? ఎందుకు చేశారో.? తేల్చాల్సిన బాధ్యత తమ ప్రభుత్వంపై ఉందని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. బీజేపీ నేతలు బండి సంజయ్, కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ధర్మపురి అర్వింద్ ఫోన్ ట్యాపింగ్‌పై విచారణ చేయాలని డిమాండ్ చేశారని ప్రస్తావించారు. వారి కుటుంబ సభ్యులు ఫోన్ ట్యాపింగ్ జరిగిందని బీజేపీ నేతలు చెబుతున్నారన్నారు. ఈ నీచానికి ఎవరు ఒడిగట్టారో విచారణ జరిపిస్తున్నామని తెలిపారు. దుశ్చర్యకు పాల్పడ్డవారికి శిక్ష తప్పదని హెచ్చరించారు.

# కెసిఆర్‌కు మద్దతుగా బిఆర్ఎస్ ఆందోళనలు

## • కార్యకర్తలకు కెటిఆర్ కృతజ్ఞతలు



**హైదరాబాద్,ఫిబ్రవరి 02 :** ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్య మంత్రి కేసీఆర్‌ను సిట్ విచారణకు పిలువడాన్ని నిరసిస్తూ ఆదివారం రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు జరిగాయి. గ్రామగ్రామాన బీఆర్ఎస్ శ్రేణులు తమ అధినేతకు మద్దతుగా కదం తొక్కారు. కార్యకర్తలు ఎక్కడికక్కడ సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మలను దహనం చేశారు. ఈ నేపథ్యంలో గ్రామగ్రామాన గర్జించిన కార్యకర్తలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కృతజ్ఞతలు తెలియజేశారు. 'నిన్న ఉదయం నుంచే గ్రామగ్రామాన గర్జించిన మా కార్యకర్తలకు, సోషల్ మీడియాలో మద్దతుగా నిలిచిన వారియర్‌లకు, ప్రతి పట్టణంలో కదంతొక్కి మోటర్ సైకిల్ ర్యాలీలు, రాస్తారోకోలు, ధర్నాలు, నిరసనలతో హోరెత్తించి ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పేలా గొప్పగా పోరాడిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు' అని కేటీఆర్ తన ఎక్స్ ఖాతాలో ఒక పోస్టు పెట్టారు.

# మోదీ నాకు గొప్ప స్నేహితుడు.. భారత్‌పై ప్రతీకార టారీఫ్‌లు తగ్గిస్తున్నా..!

(మొదటి పేజీ తరువాయి)

మోడీతో మాట్లాడినట్టు పేర్కొన్న అమెరికా అధినేత మోడీ తనకు గొప్ప స్నేహితుడని అన్నారు. అంతేకాదు ఇండియాపై ప్రతీకార టారీఫ్‌లను 25 శాతం నుంచి 18 శాతానికి తగ్గిస్తున్నాని వెల్లడించారు. గత కొన్నిరోజులుగా భారత్‌పై పగబట్టినట్టు ప్రవర్తించిన డొనాల్డ్ ట్రంప్ దారికొచ్చారు. అమెరికాను కాదని రష్యా, యూరోపియన్ యూనియన్‌తో ద్వైపాక్షిక సంబంధాలు, ఆర్థిక కార్యకలాపాలపై దృష్టి సారించిన ఇండియాను వదులుకోవద్దని భావించిన ఆయన మనసు మార్చుకున్నారు.

# భారత్ సరిహద్దుల్లోకి చైనా చొరబాట్లు

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 02 :**భారత సరిహద్దుల్లోకి చైనా సైన్యం చొరబడుతోందనే మాటలు తాను చెప్పినవి కావని, స్వయంగా ఆర్మీ మాజీ చీఫ్ మనోజ్ ముకుంద్ నరవణె తన పుస్తకంలో రాసినవేనని కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ తెలిపారు. వాస్తవాలు బయటకు రాకూడనే ఉద్దేశంతోనే ఆ పుస్తక ప్రచురణను కేంద్ర ప్రభుత్వం అడ్డుకుంటోందని ఆరోపించారు. జాతీయ భద్రతకు సంబంధించిన విషయాలు చెబుతాననే భయంతోనే లోక్‌సభలో తన ప్రసంగం మొదట్లోనే అడ్డుకున్నారని చెప్పారు. లోక్‌సభ వాయిదా పడిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, మాజీ ఆర్మీ చీఫ్ పుస్తకం బయటకు వస్తే మన సైన్యాన్ని ప్రభుత్వ నేతలు ఎలా నిరాశపరుస్తున్నరనేది ప్రజలు తెలుసుకుంటారని చెప్పారు.మాజీ ఆర్మీ చీఫ్ తన దృష్టికోణాన్ని ఎందుకు చెప్పకూడదు? ఆయన ఏమి చెప్పి ఉంటారని ప్రభుత్వం భయపడుతోంది? అని రాహుల్ ప్రశ్నించారు. 'ప్రధాన మంత్రి గురించి, రాజ్‌నాథ్ సింగ్ గురించి పుస్తకంలో స్పష్టంగా రాశారని నేను చెప్పదలచుకున్నాను. ఒక ఆర్టికల్‌లో కూడా ఈ విషయం వచ్చింది. నేను ఆ ఆర్టికల్‌ను ప్రస్తా వించాను. దాంతో నన్ను మాట్లాడకుండా అడ్డుకున్నారు. అసలు విషయాలు బయటకు వస్తాయనే భయమే అందుకు కారణం. మాజీ ఆర్మీ చీఫ్ తన పుస్తకంలో ఏమి రాశారో, ఆయనకు రాజ్‌నాథ్ సింగ్, ప్రధాని మోదీ ఏ ఆదేశాలు ఇచ్చారో, వారి మధ్య జరిగిన సంభాషణలు ఏమిటో సభలో చెప్పాలనుకున్నాను. కానీ రెండు,మూడు లైన్లు మాట్లాడగానే నన్ను ప్రసంగించకుండా అడ్డుకున్నారు' అని రాహుల్ తెలిపారు.

# బుల్లెట్ ట్రైన్ హబ్‌గా హైదరాబాద్

(మొదటి పేజీ తరువాయి)

కేటాయించామని తెలిపారు. అలాగే మూడు బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టులు ఇచ్చామని చెప్పారు. అవి.. హైదరాబాద్ – బెంగళూరు (రెండున్నర గంటల ప్రయాణం..) , హైదరాబాద్ – చెన్నై (2:55 గంటల ప్రయాణం..), హైదరాబాద్ – పుణె (1:45 గంటల ప్రయాణం..) అంటూ సోదాహరణగా వివరించారు. కేంద్ర బ్జడెట్‌ను ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ఆదివారం పార్లమెంట్‌కు సమర్పించారు. ఈ బడ్జెట్‌లో కేటాయింపును ఆయన వివరించారు. బుల్లెట్ ట్రైన్ కారిడార్‌లు అన్నీ ఎలివేటెడ్ కారిడార్‌గా నిర్మిస్తామన్నారు. అందుకు సంబంధించిన పనులను త్వరలో ప్రారంభిస్తామని పేర్కొన్నారు. ఇది సౌత్ ఇండియా డైమండ్ హై స్పీడ్ రైల్వే ప్రాజెక్ట్ అని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ అభివర్ణించారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో కంటే అధికంగా తెలంగాణ రాష్ట్రానికి రైల్వే ప్రాజెక్టులకు నిధులు కేటాయించామని ఈ సందర్భంగా కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ చెప్పారు. అయినా 2026–27 బడ్జెట్‌లో కేంద్రం మొండి చేయి చూపిందంటూ తెలంగాణ కాంగ్రెస్ పార్టీలోని పలువురు అగ్రనేతలు ఆరోపిస్తున్నారు. అలాంటి వేళ రైల్వే శాఖ ద్వారా తెలంగాణకు జరిగిన బ్జడెట్ కేటాయింపులను ఆ శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ సోదాహరణగా వివరించారు.

# మేడారం జాతర విజయవంతం

(మొదటి పేజీ తరువాయి)

ప్రస్తావించారు. అందుకే అన్ని జాగ్రత్తలు చేపట్టామని వివరించారు. జాతరకు వెళ్తే ఏదో జరుగుతుందని ఓ వర్గం ప్రచారం చేసిందని తెలిపారు. జాతరను తక్కువచేసి చూపాలన్న కుటిల ప్రయత్నం చేశారని ధ్వజమెత్తారు. అయినప్పటికీ జాతరకు జనం తండోపతండాలుగా తరలివచ్చారని చెప్పుకొచ్చారు. మహాజాతర అనంతరం తాను పారిపోయినట్లు కొందరు తప్పుడు ప్రచారం చేశారని ్గ÷ర్ అయ్యారు. తాను పారిపోయేరకం కాదని.. ప్రజల కోసం పంతం నెగ్గించుకునే వ్యక్తినని స్పష్టం చేశారామె. ఆదివాసీల అస్తిత్వం కోసం పరితపించే బిడ్డనని చెప్పారు.

# అడ్డంగా సంపాదించి..అధికార దుర్వినియోగం చేసి వేలకోట్లు కూడాబెడితే ప్రశ్నించవద్దా...?

(మొదటి పేజీ తరువాయి)

పేదలకు పంచి ఆదర్శంగా నిలిచారు. స్వేచ్ఛను హరించి, హక్కులకు భంగం కలిగిస్తే తిరుగుబాటు వస్తుంది. ప్రజల తిరుగుబాటు సాయుధ పోరాటంగా మారుతుందని ఆయన చాటి చెప్పారు. 60 ఏళ్లు వచ్చేసరికి రాజకీయ పదవీ విరమణ చేసిన గొప్ప నాయకుడు రావి నారాయణరెడ్డి. ప్రజల నుంచి తిరస్కారం పొందినా.. నేటి నేతలకు పదవీ వ్యామోహం పోవడం లేదు. రావి నారాయణ రెడ్డి నేషనల్ అవార్డు పొందడం ఎంతో గొప్పదిగా భావిస్తానని అవార్డు గ్రహీత జస్టిస్ సుదర్శన్ రెడ్డి అన్నారు. రావి నారాయణ రెడ్డి నిత్య చైతన్య స్ఫూర్తి అని కొనియాడారు. సొంత ఆస్తులను ప్రజలకు పంచిన మహానుభావుడని ప్రశంసించారు.

# కులం కాదు..గుణం చూసి ఓటేయండి

(మొదటి పేజీ తరువాయి)

తరఫున మంచి అభ్యర్థులు ఫార్వర్డ్ బ్లాక్ గుర్తుపై పోటీ చేస్తున్నారని కవిత పేర్కొన్నారు. తెలంగాణ జాగృతి కార్యాలయంలో సోమవారం మీడియాతో కవిత మాట్లాడారు. మాజీ మంత్రి కేటీఆర్ టార్గెట్‌గా విమర్శలు చేశారు. మునిసిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరఫున ఎవరు నిలబడ్డ కారు గుర్తుపై ఓటు వేయాలని కేటీఆర్ చెబుతున్నారని ప్రస్తావించారు. చెడ్డ వాళ్లకి ఓటు వేయాలని కేటీఆర్ చెబుతున్నారా అని ప్రశ్నించారు. కేటీఆర్ మాటలు నియంతృత్వం, రాచరికపు పోకడలకు నిదర్శనమని విమర్శించారు. రేవంత్‌రెడ్డితో హరీశ్‌రావు కుమ్మక్కు అయి.. నాటకాలాడుతున్నారని కవిత విమర్శలు చేశారు. ఫోన్ ట్యాపింగ్ అంశంలో ఫెయిర్‌గా విచారణ జరగాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ హయాంలో జరిగిన ఫోన్ ట్యాపింగ్‌పై కేసీఆర్‌ని సిట్ విచారణకు పిలిచిందని ప్రస్తావించారు. ఈ కేసులో సిట్ విచారణకు పిలిస్తే ఎవరైనా పోక తప్పదని కవిత స్పష్టం చేశారు. కేందప్రభుత్వం ప్రవేశపెట్టిన బ్జడెట్‌లో తెలంగాణకు మోదీ సర్కార్ అన్యాయం చేసిందని కవిత విమర్శలు చేశారు. హైదరాబాద్‌లో వరుసగా అగ్నిప్రమాదాలు జరుగుతున్న ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ప్రశ్నించారు. గంజాయి ముఠా దాడులకు పాల్పడుతున్న కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డి హార్వర్డ్ యూనివర్సిటీ ఫీజు సొంతంగా కట్టుకున్నారా..? ప్రభుత్వ సొమ్ముతో కట్టారా అని ప్రశ్నించారు.రేవంత్‌రెడ్డి ఈ విషయంపై ప్రజలకు సమాధానం చెప్పాలని కవిత డిమాండ్ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి దావోస్ వెళ్లి ఎన్ని ఏంఓయూలు చేసుకున్నారని నిలదీశారు. ఫేక్ కంపెనీలతో కాంగ్రెస్ ప్రభుత్వం ఎంఓయూలు చేసుకుందని ఆక్షేపించారు. కాంగ్రెస్ ఫేక్ ఎంఓయూలపై యువత దృష్టి పెట్టాలని సూచించారు. ఫేక్ ఏంఓయూలపై జాగృతి పోరాటం చేస్తుందని కవిత పేర్కొన్నారు.

# బిఆర్ఎస్ నిరసనలు అర్థం లేనివి చట్టం ముందు అందరు సమానులే

- మాజీ సీఎం మైన ఇంకెవరైనా
- కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ ఆక్షేపన



**బజార్హత్నూర్, ఫిబ్రవరి 2 (డిడి9వార్త న్యూస్):-** మాజీ ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావ్ మాజీ ముఖ్య మంత్రి అయినశీత మాత్రాన ఆయనేమి చట్టానికి అతీతులు ఏమి కాదని, సిట్ విచారణకు మాజీ సీఎం పదవి అడ్డంకి కాదని, బజార్హత్నూర్ సోమవారం రోజు మండల కాంగ్రెస్ కమిటీ తీవ్రంగా ఖండించింది. చంద్ర శేఖర్ రావ్ను ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణ చేయకుండా రాజకీయ కుట్రలు చేసుకొని బి ఆర్ ఎస్ పార్టీ పాల్పడుతున్నారని కాంగ్రెస్ మండల కన్వీనర్ జల్కె పాండురంగ్,సీనియర్ నాయకులు ఇర్ల శివుడు విలేకరుల తో చెప్పారు.బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు పలు అవినీతి, అక్రమాలు, చేసి, ఫోన్ నిఘాలు ఉంచి, అహంకారపూరిత చర్యలు చేశారని, ఇప్పుడు తప్పించుకుంటానికి ఇదొక దొంగనాటకం ఆడుతూ,బిఆర్ ఎస్ శ్రేణులను రెచ్చ గొట్టి పబ్బం కడిపే తీరు తెలుస్తున్నదని, తెలివిగా తప్పించుకోవాలని చూస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ఊరుకోదని దోషులను ప్రజలు ముందుకు తెస్తే తగిన సమయంలో ప్రజలు వారి విజ్ఞతతో బుద్ధి చెప్పుతారని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఇర్ల శివుడు, మండల కన్వీనర్ జల్కె పాండురంగ్, కాంగ్రెస్ పార్టీ నాయ కులు సూర్యవంశీపాండురంగ్, గొల్లనాగు రమేష్, మ్యాకల కిషన్, జల్కెముకుంద్ రావ్, కుంచం గంగాధర్, కే. విట్టల్, ఉద్దల్ సింగ్, జాదవ్, సశీబారి గణేష్,
గాండ్ల రమేష్, కీర్తి సం టెన్న, అరక జీవన్, కీరప్ప విట్టల్ పలువురు కార్యకర్తలు
తదితరులు ఉన్నారు.

# ఆదిలాబాద్ జిల్లాను విస్మరించిన కేంద్ర ప్రభుత్వం

- ఆర్మూర్-ఆదిలాబాద్ రైల్వే లైన్ పై ఎంపీ గేడం నగేష్ కి చిత్తశుద్ధి లేదు
- నలుగురు ఎమ్మెల్యేలను ఆదిలాబాద్ ఇచ్చిన ఒక యూనివర్సిటీ ఇవ్వలేకపోయారు
- మాటల్లో తప్ప చేతల్లో కానరాని ఆదిలాబాద్ విమానాశ్రయం



**ఆదిలాబాద్ జిల్లా, బోథ్ ( డిడి 9 వార్త న్యూస్) :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఆదిలాబాద్ జిల్లాకు తీవ్ర అన్యాయం జరిగిందని, ఆదిలాబాద్ జిల్లాకు న్యాయంగా రావలసిన విమానాశ్రయం, యూనివర్సిటీ, ఆర్మూర్ ఆదిలాబాద్ రైల్వే లైన్, హైదరాబాద్ నాగపూర్ ఇండస్ట్రియల్ కారిడార్ నిధులు, వెనుకబడిన జిల్లాలకు ఇచ్చే నిధులు, సీసీఐ పునరుద్ధరణ సంబంధించి ఏ అంశాలు చర్చకు రాకపోవడం బాధాకరమని, ఈ విషయంలో ఆదిలాబాద్ జిల్లా ఎంపీ ఎమ్మెల్యేలు పూర్తిగా విఫలమయ్యారని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి విమర్శించారు ఈ సందర్భంగా బోథ్ పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గొర్రె తోక బెత్తెడు అన్న చందంగా స్థానిక ఎంపీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్యేలు మాటలు తప్ప చేతల్లో అభివృద్ధిని చూపెట్టలేరని దానికి నిదర్శనమే ఈ కేంద్ర బడ్జెట్ అని పేర్కొన్నారు ఆదిలాబాద్ జిల్లాకే కాకుండా తెలంగాణకు కూడా తీవ్ర అన్యాయం జరిగిందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ప్రతిపాదనలను పరిగణలోకి తీసుకోలేదని, కేవలం ఓట్ల రాజకీయాల కోసమే దక్షిణ భారతదేశాన్ని వాడుకుంటున్నారని ఎద్దేవా చేశారు గ్రామీణ భారతానికి ఉతమిచ్చే వ్యవసాయ రంగానికి, ఉపాధికి నిధులు తగ్గించారని, వెనుకబడిన జిల్లాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు లేవని, పర్వతప్రాంతాల్లో నివసించే ప్రజల కోసం ప్రత్యేక రోడ్ల ప్యాకేజీ ఇవ్వవలసి ఉన్న ఇవ్వలేదని, వ్యవసాయానికి సంబంధించిన ఎరువుల ముడి సరుకుల రేట్లు పెంచుతూ తీసుకున్న నిర్ణయం రైతాంగాన్ని కుంగదిస్తుందని, పేదవారి ఆత్మగౌరవానికి సంబంధించిన ఇంటి నిర్మాణంలో కూడా నిధులు పెంచకుండా కేవలం గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నవారికి 72వేల రూపాయలు మాత్రమే ఇవ్వడం బిజెపి సంకుచిత బుద్ధికి నిదర్శనమని ఎద్దేవా చేశారు కిసాన్ సమ్మాన్ నిధులు ఆరువేల రూపాయలు నుంచి పదివేల రూపాయలు పెంచుతామని ఉకదంపుడు ఉపాన్యాసాలు ఇచ్చి బడ్జెట్లో పెంచకపోవడం హాస్యాస్పదం అన్నారు ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ఎంపీలు ఎమ్మెల్యేలు ఈ విషయంపై మాట్లాడాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భోడ్డు గంగారెడ్డి, ఆత్మ చైర్మన్ గోర్ల రాజు యాదవ్, మాజీ ఎంపిటిసి చట్ల ఉమేష్, మార్కెట్ డైరెక్టర్ మహమ్మద్ అబ్రార్, ఆత్మా డైరెక్టర్ రహీముద్దీన్, ధన్నూర్ ఉప సర్పంచ్ కారం రవి, చమేందర్ రెడ్డి, మహమ్మద్, ఆత్రం సుశీల, ఆత్మా డైరెక్టర్ గడ్డల నారాయణ, అనిల్ అప్ప, మెరుగు నరసింహ దాసు మాజీ సర్పంచ్, ఇట్టేడి రాజు రెడ్డి, యూసుఫ్, గంగాధర్,యువ నాయకులు అచ్యుతానంద రెడ్డి, పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతీ కుటుంబంలో మానసిక, వ్యక్తి వికాసం కరువైన, సమూ

- దాయించే పెద్దలు నేడు ఏ కుటుంబంలలో లేక పోవటమే.... ఇలాంటి దారుణాలు జరుగు తున్నవా ఏంటి



**హైదరాబాద్, ఫిబ్రవరి, 02 (డిడి9వార్త న్యూస్):-** ఇటీవల హైదరాబాద్ సమీపంలోని చర్లపల్లి -ఘట్కేసర్ రైలుకు అడ్డంగానిలబడి తల్లి ఆమె కొడుకు, కూతురు చని పోయిన విషయం తెలిసిందే.అలా ఎందుకుఏం జరుగుతోంది ప్రాణాలు తీసుకొనేంతసంఘర్షణ ఎందుకు ప్రాణాలు తీసుకొనే సాహసం చేయాలి అంటే ఎంత ధైర్యం ఉండాలి. ఇదేదో వ్యక్తిగత సమస్య అనుకోడానికి లేదు. ఆమె ఎందుకైనా డిస్టర్బ్ కావచ్చు. హెల్త్ ఇష్యూ ఏమైనా ఉందా తెలీదు కానీ.. ఆమె చనిపోవాలని నిర్ణయం తీసుకున్నప్పుడు ఇంటర్ చదువుతున్న ఆ ఇద్దరు పిల్లలు కూడా తనతో పాటు చనిపోవాలనుకోవడం ఎటు తిరిగి చూసినా అర్థం కాని సమస్య. మహిళలకు హెల్త్ ఇష్యూస్ ఎక్కువవుతున్నాయని సర్వేలు చెబుత న్నాయి. కానీ ఆ పిల్లలు ఇద్దరు కూడా ఆ తల్లికి ఇది ఇలా ఎందుకు అని, మనం ఇలా చనిపోవడం కరెక్ట్ కాదని ఎందుకు సముదాయించలేకపోయారుసాఫ్ట్ వేర్ ఉద్యోగినులు చాలా స్ట్రెస్ లో ఉంటున్నారని అంటారు. కానీ చైతన్యం, జ్ఞానం విషయంలో ఈ చదువుల ఫెయిల్యూర్ కనిపిస్తోంది. తల్లితో పాటు ఆ ఇంటర్ చదువుతున్న పిల్లల చదువు ఇస్తున్న లోకజ్ఞానం, చైతన్యం, మానసిక ఎదుగుదల విషయంలో చర్చ జరగాలి. ఇది మామూలు విషయం కాదు.. కాస్త లోతుగా ఆలోచన చేయండి. ఒంటరితనమాఆమె ఇక్కడ షాఫ్ట్ వేర్ భర్త దుబాయిలో.. పిల్లలు ఇద్దరూ హాస్టల్స్ లో.. ఆ ఇద్దరిని హాస్టల్స్ నుంచి బయటకు తీసు కొని వచ్చి ఏం చెప్పి ఇలా చేసి ఉంటుంది
ఆ పిల్లలు పాపం, ఎం తగా సంఘర్షణ పడి ఉంటారు భర్తతో మాట్లాడిం దామా ట్లా డు కు ంటే ఎందుకు మాట్లాడలేదుఎన్నో ప్రశ్నలు.. డిస్టర్బ్ చేసే అంశం.

# రాజకీయ ఆశ.. కన్నకూతురి బలి

- ఎన్నికల్లో పోటీ కోసం ఆరేళ్ల చిన్నారిని కెనాల్లో తోసేసిన తండ్రి
- సర్పంచ్ హస్తం.. నిందితుల అరెస్టు: నిజామాబాద్ సీపీ వెల్లడి



**నిజామబాద్ జిల్లా, 02 ఫిబ్రవరి (డీడీ9 వార్త) :** రాజకీయ కాంక్ష మానవ సంబంధాలను మంటగలిపింది. రాబోయే ఎన్నికల్లో పోటీ చేసేందుకు అడ్డంకిగా ఉందని భావించిన ఓ కన్నతండ్రి, కసాయిగా మారి ఆరేళ్ల కన్నబిడ్డను ప్రాణంతో ఉండగానే కాలువలోకి తోసి హత్య చేశాడు. మహారాష్ట్రలో చోటుచేసుకున్న ఈ అమానుష ఘటనకు సంబంధించిన వివరాలను నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య వెల్లడించారు. మహారాష్ట్ర నాందెడ్ జిల్లా ముఖేడ్ తాలూకా కెరూర్ గ్రామానికి చెందిన కొండమంగలే పాండురంగ బార్బర్ పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. అతనికి ముగ్గురు పిల్లలు. అయితే రాబోయే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్గా పోటీ చేయాలని పాండురంగ భావించాడు. ప్రస్తుత సర్పంచ్ గణేష్ షిండేతో ఈ విషయం చర్చించగా, ముగ్గురు సంతానం ఉంటే ఎన్నికల నిబంధనల ప్రకారం పోటీకి అనర్హులవుతారని తెలిసింది. పిల్లల సంఖ్యను తగ్గించుకోవాలని నిర్ణయించుకున్న పాండురంగ, ముందుగా తన కుమారుడి దత్తత కోసం ప్రయత్నించాడు. అది కుదరకపోవడంతో, ఒక బిడ్డను వదిలించుకుంటేనే తన రాజకీయ భవిష్యత్తు బాగుంటుందని సర్పంచ్ షిండేతో కలిసి కుట్ర పన్నాడు. పథకంలో భాగంగా జనవరి 29న తన పెద్ద కూతురు ప్రాచి (6)ని బైక్పై మాయమాటలు చెప్పి నిజామాబాద్ జిల్లా ఎడపల్లి శివారులోని నిజాంసాగర్ కెనాల్ (ఐ-46/8) వద్దకు తీసుకువచ్చాడు. చిన్నారి అని కూడా చూడకుండా బ్రతికి ఉండగానే ఆమెను కాలువలోకి నెట్టివేసి పరారయ్యాడు.
పోలీసుల చాకచక్యం.. వాట్సాప్ స్టేటస్తో లభించిన ఆచూకీ
కాలువలో చిన్నారి మృతదేహాన్ని గుర్తించిన గ్రామస్థులు పోలీసులకు సమాచారం అందించారు. బోధన్ ఏసీపీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో మూడు బృందాలు రంగంలోకి దిగాయి. ఎడపల్లి పోలీస్ స్టేషన్లో పనిచేసే సుధీర్ అనే కానిస్టేబుల్ తన వాట్సాప్ స్టేటస్లో పాప ఫోటోను ఉంచగా, దానిని చూసిన ముఖేడ్ గ్రామస్థులు ఆమెను ప్రాచిగా గుర్తించారు. దీంతో పోలీసులు వెంటనే అక్కడికి చేరుకుని విచారణ జరపగా నమ్మలేని నిజాలు వెలుగుచూశాయి. ఈ కేసులో తండ్రి పాండురంగతో పాటు అతనికి సహకరించిన సర్పంచ్ గణేష్ షిండేను పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి హత్యకు వాడిన బైక్, మూడు సెల్ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. కేసును అత్యంత వేగంగా ఛేదించిన రూరల్ సీఐ విజయ్ బాబు, ఎడపల్లి ఎస్ఐ ముత్యాల రమ, రెంజల్ ఎస్ఐ చంద్రమోహన్, కానిస్టేబుల్ సుధీర్, శ్రీకాంత్లను సీపీ ప్రత్యేకంగా అభినందించారు.

# చిట్టడి నేలలు దినోత్సవం పర్యావరణ సంరక్షనకు నెలలు ఎంతో అవసరం




**ఆదిలాబాద్ జిల్లా బోథ్:(డిడి 9 వార్త న్యూస్) :** చిట్టడి నేలల దినోత్సవం సందర్భంగా బోథ్ రేంజ్ అటవీ శాఖ ఆధ్వర్యంలో, తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థులకు చిత్రలేఖనం మరియు వ్యాసరచన పోటీలు నిర్వహించటం జరిగింది ఈ కార్యక్రమం ద్వారా చిట్టడి నేలల ప్రాముఖ్యత, జీవ వైవిధ్య సంరక్షణ, నీటి వనరుల సుస్థిర వినియోగంపై విద్యార్థుల్లో అవగాహన కల్పించడం జరిగింది.విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని చిట్టడి నేలలు, నీటి సంరక్షణ, వలస పక్షులు, పర్యావరణ సమతుల్యత వంటి అంశాలపై తమ సృజనాత్మకతను ప్రదర్శించారు. చిట్టడి నేలలు పర్యావరణ సమతుల్యతకు, జీవుల సంరక్షణకు మరియు మానవ జీవనానికి ఎంత ముఖ్యమో ఈ కార్యక్రమంలో వివరించబడింది.పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులతో పాటు పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ బోథ్ టి. ప్రణయ్ గారితో పాటు అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు. అలాగే తెలంగాణ మోడల్ స్కూల్, బోథ్ ఉపాధ్యాయులు మరియు సిబ్బంది కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో తమ సహకారం అందించారు. కార్యక్రమం చివరగా విద్యార్థులు చిట్టడి నేలల సంరక్షణకు కట్టుబడి పనిచేస్తామని ప్రతిజ్ఞ చేశారు.

# నేడు రాంనగర్లో గురు సాహెబ్ బండారా




**బజార్హత్నూర్, ఫిబ్రవరి 2(డిడి9వార్త న్యూస్):-** బోథ్ మండలంలోని సాంగ్వి గ్రామ పంచాయతీ రాంనగర్ గ్రామంలో ఫిబ్రవరి 3న మంగళవారం రోజున 1008 గురు సాహెబ్ బండారా కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. మధుర లబానా సమాజ్ ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమంలో మధ్యాహ్నం 3 గంటల నుంచి అన్నదాన మహా ప్రసాద వితరణ చేపట్టనున్నారు. మధ్యప్రదేశ్ రాష్ట్రం మాలజపూర్ కు చెందిన శ్రీశ్రీశ్రీ 1008 చందర్ సింగ్ మహారాజ్ ముఖ్య అతిథిగా హాజరై భక్తులను ఆశీర్వదించనున్నారు. ఈ సందర్భంగా సంప్రదాయ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాంనగర్ గ్రామ ప్రజలు కోరుతున్నారు..

# దేగామలో ప్రపంచ చిత్తడి నెల దినోత్సవం





**బజార్హత్నూర్, ఫిబ్రవరి, 02 (డిడి9వార్త న్యూస్):-** ప్రపంచ చిత్తడి నేలల దినోత్సవం సోమవారం రోజు బజార్ హత్నూర్ మండలంలోని దేగామలో జరిపారు. ఈసందర్భంగా అటవీ క్షేత్రాధికారి ఇచ్చోడ అధ్వర్యంలో దేగామ- బజార్హత్నూర్ చెరువు వద్ద దేగామ గ్రామ పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులతోపాటు అటవీశాఖ సిబ్బంది హాజరైనారు. అటవీశాఖ అధికారులు చిత్తడి నేలల విషయం వాటి ప్రాముఖ్యతను, వివిధ రకాలైన పక్షుల జీవజాతుల, వాతావరణం, జీవన విధానం తదితరఅంశాలువివరించారు.దేగామ చెరువు గట్టుకు వెళ్లిన విద్యార్థులు పలు రకాల పక్షుల విన్యాసాలు తిలకించారు. వీనుల విందుగా వీక్షిస్తూ ఆనందంను వ్యక్త పరిచారు.

# నేటి నుంచి బోధన్ - బెల్లాల్ మార్గంలో రైల్వే గేటు మూసివేత




**బోధన్, నిజామబాద్ జిల్లా, 02ఫిబ్రవరి (డీడీ9 వార్త) :** బోధన్ పట్టణ శివారులోని హనుమాన్ టేకిడి రైల్వే లెవల్ క్రాసింగ్ వద్ద అండర్ గ్రౌండ్ నిర్మాణ పనుల నేపథ్యంలో మంగళవారం నుంచి రైల్వే గేటును మూసివేస్తున్నట్లు దక్షిణ మధ్య రైల్వే శాఖ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. పనులు పూర్తయ్యే వరకు ఈ మార్గంలో వాహనాల రాకపోకలను నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు. బోధన్ నుంచి బెల్లాల్, మోస్రా వైపు వెళ్లే ప్రయాణికులు, వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని అధికారులు సూచించారు. బోధన్ నుంచి బాన్సువాడ రోడ్డు, రాకాసిపేట్ గుండా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని కోరారు. పనుల దృష్ట్యా వాహనదారులు సహకరించాలని, ప్రయాణంలో తలెత్తే అసౌకర్యానికి చింతిస్తున్నామని పేర్కొన్నారు.

# పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన ఎంపీడీఓ



**బోధన్, నిజామబాద్ జిల్లా, 02ఫిబ్రవరి (డీడీ9 వార్త) :** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందుతున్న మధ్యాహ్న భోజన పథకం నాణ్యతగా ఉండాలని సాలూర మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వడ్డిస్తున్న భోజనాన్ని పరిశీలించి, వారితో కలిసి కూర్చుని భోజనం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారాన్ని అందించాలని వంట ఏజెన్సీలను ఆదేశించారు. ఆహారం వండేటప్పుడు మరియు వడ్డించేటప్పుడు పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. కూరగాయలు, గుడ్లు నాణ్యమైనవి వాడాలని, విద్యార్థులకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థు, భోజనం ఏజెన్సీ నిర్వాహకులు పాల్గొన్నారు.

# సాలూర జెడ్పిహెచ్ఎస్ లో భాషా నైపుణ్య పరీక్షలు



**బోధన్, నిజామబాద్ జిల్లా, 02ఫిబ్రవరి (డీడీ9 వార్త) :** సాలూర మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులలో భాషా నైపుణ్యాలను పెంపొందించేందుకు నిర్వహించిన తెలుగు, హిందీ టాలెంట్ టెస్టులు హోరాహోరీగా సాగాయి. సోమవారం జరిగిన ఈ పోటీల్లో విద్యార్థులు తమ ప్రతిభతో ఆకట్టుకున్నారు. తెలుగు విభాగంలో హున్స పాఠశాలకు చెందిన వి.శ్రావణి ప్రథమ బహుమతి సాధించగా, సాలూర విద్యార్థిని కె.నవ్యశ్రీ ద్వితీయ బహు మతిని సొంతం చేసుకున్నారు. అటు హిందీ భాషా పోటీల్లోనూ విద్యార్థులు పోటాపోటీగా తల పడ్డారు. ఇందులో డి.ఎస్. భాగ్యశ్రీ హున్స మొదటి స్థానాన్ని కైవసం చేసుకోగా, ఎస్.కె.అర్మాన్ సాలూర రెండో స్థానంలో నిలిచి తన సత్తా చాటాడు. బహుమతులు సాధించిన విజేతలను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాజీమంజుష అభినందించారు. విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాషా ఉపాధ్యాయులు అరుణ్ కుమార్, అబ్బయ్య,
వినోద, ఇతర ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## బీజేపీ అభ్యర్థులకు బి-ఫామ్ ల అందజేత



**బోధన్, నిజామబాద్ జిల్లా, 02ఫిబ్రవరి (డీడీ9 వార్త) :** బోధన్ నియోజకవర్గంలో ఎన్నికల ప్రక్రియ ఊపందుకుంది. సోమవారం బీజేపీ అభ్యర్థులకు పార్టీ అధికారిక బి-ఫామ్‌లను అందజేశారు. జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి, నియోజకవర్గ నాయకులు మేడపాటి ప్రకాశ్ రెడ్డి, వడ్డీ మోహన్ రెడ్డిల సమక్షంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. మొత్తం 14 మంది అభ్యర్థులకు బి-ఫామ్‌లను పంపిణీ చేయగా, వారందరూ తమ నామినేషన్ పత్రాలతో పాటు వీటిని రిటర్నింగ్ అధికారులకు సమర్పించారు. నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలవాలని ఈ సందర్భంగా నాయకులు ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో జిల్లా ఉపా ధ్యక్షులు కందగట్ల రామచందర్, సోషల్ మీడియా కన్వీనర్ శ్రీధర్, ఐటి కన్వీనర్ శ్రీకాంత్, పట్ట ణ అధ్యక్షులు పసుపులేటి గోపి, ఎడపల్లి మండల అధ్యక్షులు ఇంద్రకరణ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రప్రభుత్వం అంగన్వాడీలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

- లేని పక్షంలో మళ్ళీ ఉద్యమం చేయాల్సి ఉంటుంది



**బజార్ హత్నూర్, ఫిబ్రవరి 02(డిడి9వార్త న్యూస్):-**బజార్ హత్నూర్ మండల తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ఢ హెల్పర్స్ అసోసియేషన్ సమావేశంసోమవారం రోజు గిర్నూర్ గ్రామములో కామ్రేడ్. రుక్మిణి అధ్యక్షతనజరిగింది.తెలంగాణ రాష్ట్ర సహాయకార్యదర్శి కామ్రేడ్ ఏ. చంద్రకళ ముఖ్య అతిథిగా హాజరైనారు.ఆమె మాటాడుతూ రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చిన 18000/ వేతనం వెంటనే అమలు చేయాలని, సమ్మే కాలపుజీతం ఇవ్వాలని, సమ్మే కాలంలోఅంగన్వాడీ లపై పెట్టిన పోలీసు కేసులు మాఫీ చేయాలని, అట్లే పదవీ విరమణ చేసిన ప్రతి టీచర్ కి.2 లక్షలు,ఆయా కి 1 లక్ష ఇచ్చే వాటిని ఇచ్చి అమలు చేయాలన్నారు. లేనిచో పక్షంలో ఉద్యమం తప్పదని అన్నారు. కామ్రేడ్. సుశీల, మండల సలహాదారులు మాట్లాడుతూ ప్రతి నెల మండల యూనియన్ సమావేశం వచ్చే నెల నుండి జరగాలని,అందరు హాజరు కావాలని తెలిపారు. జిల్లా స్థాయి,మండల స్థాయి ఉద్యమాలలో పాల్గొని హక్కులు సాదించు కోవాలన్నారు. యూనియన్ కూడా ఆర్థికంగా బలోపేతం కావాలని వివరించారు.ఈ కార్య క్రమంలో మండల కార్యదర్శి కామ్రేడ్ దుర్గ, అంగన్వాడీ టీచర్లు హేమలత, సంగీత,జీ.రాణి,పుష్పలత,మంజుల,ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## సాలూరలో ముగిసిన మండల స్థాయి క్రీడా పోటీలు





**బోధన్, నిజామబాద్ జిల్లా, 02ఫిబ్రవరి (డీడీ9 వార్త) :** గ్రామీణ ప్రాంత క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడమే లక్ష్యంగా నిర్వహించిన సీఎం కప్ మండల స్థాయి పోటీలు సాలూరలో సోమవారంతో ఉత్సాహంగా ముగిశాయి. గ్రామీణ స్థాయి నుంచి ప్రపంచ వేదికల వరకు క్రీడాకారులను తీర్చిదిద్దాలనే సంకల్పంతో నిర్వహించిన ఈ టోర్నమెంట్‌లో మండలంలోని వివిధ గ్రామాల నుంచి క్రీడాకారులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో రెండు రోజుల పాటు జరిగిన ఈ పోటీల్లో కబడ్డీ, ఖో-ఖో, వాలీబాల్, యోగా విభాగాల్లో క్రీడాకారులు తమ నైపుణ్యాన్ని ప్రదర్శించారు. కబడ్డీ, వాలీబాల్ పోటీలు హోరాహోరీగా సాగి క్రీడాభిమానులను అలరించాయి. ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ... క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయని పేర్కొన్నారు. మండల స్థాయిలో విజేతలుగా నిలిచిన వారు జిల్లా స్థాయిలో నిజామాబాద్ ప్రతిష్ఠను పెంచాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం విజేతలకు బహుమతులు, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల క్రీడా కమిటీ సభ్యులు, వ్యాయామ ఉపాధ్యాయులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగులారా.. బీ అలర్ట్

- ఎన్నికల ప్రచారంలో పాల్గొంటే ఉద్యోగం ఊడినట్లే
- ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ఎన్నికల ప్రచారంలో పాల్గొనరాదు
- ప్రచార ఫోటోలో ఒక్క ఫోటో దొరికిన ఇంతే సంగతులు



**బజార్హత్నూర్, ఫిబ్రవరి 02 (డిడి9వార్త న్యూస్):-**మున్సిపల్ ఎన్నికల ప్రచారం రెండు రోజుల్లోజోరందుకొంటుంది. ఈ సమయంలో, ప్రభుత్వ ఉద్యోగులు రాజకీయ పార్టీల సభల్లో, ప్రచారాల్లో పాల్గొంటున్నారా వాట్సాప్, ఫేస్‌బుక్‌లలో ఫలానా పార్టీకి మద్దతుగా పోస్టులు పెడుతున్నారా అయితే, తస్మాత్ జాగ్రత్త మీ ఉద్యోగం ప్రమాదంలో పడినట్లే పుర పోరు నేపథ్యంలో, తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రభుత్వ ఉద్యోగులకు తీవ్రమైన హెచ్చరికలు జారీ చేసింది. ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘిస్తే, వేటు వేయడానికి కూడా వెనుకాడబోమని స్పష్టం చేసింది.

## ప్రాణదాతలైన పోలీసులు.. సీపీఆర్‌తో ప్రయాణికుడికి పునర్జన్మ





**నిజామబాద్ జిల్లా, 02ఫిబ్రవరి (డీడీ9 వార్త) :**మేడారం జాతరలో నిజామాబాద్ పోలీసుల మానవీయత వెల్లివిరిసింది. విధి నిర్వహణలో ఉంటూనే సమయస్ఫూర్తితో వ్యవహరించి, గుండెపోటుకు గురైన ఓ వ్యక్తికి సీపీఆర్ చేసి ప్రాణాలు కాపాడారు. ఈ సాహసోపేత కార్యానికి పాల్పడిన హెడ్ కానిస్టేబుల్ దస్తయ్య, రిజర్వు ఇన్‌స్పెక్టర్ వినోద్‌లను పోలీస్ కమిషనర్ పి.సాయిచైతన్య సోమవారం ఘనంగా సత్కరించారు. సిద్దిపేట జిల్లా గుండ్లచెరువు గ్రామానికి చెందిన శైలేంద్ర సురేష్ అనే ప్రయాణికుడు ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తూ మేడారం వెళుతుండగా తాడ్వాయి మండలం కాటాపూర్ క్రాస్ రోడ్డు వద్ద అకస్మాత్తుగా అపస్మారక స్థితిలోకి వెళ్లారు. అక్కడ విధుల్లో ఉన్న నిజామాబాద్ ట్రాఫిక్ విభాగం ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ జి.దస్తయ్య వెంటనే అప్రమత్తమయ్యారు. ఒక్క క్షణం కూడా ఆలస్యం చేయకుండా బాధితుడికి సీపీఆర్ నిర్వహించి గుండె కొట్టుకునేలా చేశారు.సమాచారం అందుకున్న ట్రాఫిక్ రిజర్వు ఇన్‌స్పెక్టర్ ఎం.వినోద్ వెంటనే స్పందించి సుమారు రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న అంబులెన్స్‌ను రప్పించారు. జాతర రద్దీలో వాహనం త్వరగా వెళ్లేలా మార్గాన్ని సుగమం చేస్తూ బాధితుడిని ములుగు ప్రభుత్వ ఆస్పత్రికి చేర్చారు. సకాలంలో వైద్యం అందడంతో సురేష్ ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నారు. ఈ సందర్భంగా సీపీ పి.సాయిచైతన్య మాట్లాడుతూ.. విపత్కర సమయంలో వెనుకాడకుండా ప్రాణాలు కాపాడిన దస్తయ్య, వినోద్‌ల సేవలను కొనియాడారు. ఇలాంటి ఘటనలు పోలీస్ శాఖపై ప్రజల్లో నమ్మకాన్ని, గౌరవాన్ని పెంచుతాయి. వీరిద్దరూ అందరికీ ఆదర్శంగా నిలిచారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసీపీ మస్తాన్ అలీ, ఇన్‌స్పెక్టర్ పి.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలి

**: జిల్లా అదనపు కలెక్టర్ అంకిత్**

**- బోధన్ లో పీఓలు, ఏపీఓలకు శిక్షణ**






**బోధన్, నిజామబాద్ జిల్లా, 02ఫిబ్రవరి (డీడీ9 వార్త) :** త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికలను సమర్థవంతంగా, పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ అంకిత్ సూచించారు. సోమవారం బోధన్ పట్టణంలోని లయన్స్ క్లబ్ సమావేశ మందిరంలో ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బంది నిబంధనలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఎలాంటి అవా ంఛనీయ సంఘటనలకు తావులేకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆదేశించారు. బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో మాట్లాడుతూ.. క్షేత్రస్థాయిలో తలెత్తే సవాళ్లను ఎదుర్కొనేందుకు మాస్టర్ ట్రైనర్లు ఇచ్చే సూచనలను క్షుణ్ణంగా పాటించాలన్నారు. పోలింగ్ ప్రక్రియలో పీఓలు, ఏపీఓల పాత్ర అత్యంత కీలకమని ఏ చిన్న పొరపాటూ జరగకుండా జాగ్రత్త వహించాలని కోరారు. మాస్టర్ ట్రైనర్లు అధికారులకు ఎన్నికల నియమావళి ఓటింగ్ యంత్రాల పనితీరు, పోలింగ్ కేంద్రాల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై సమగ్ర అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ, మాస్టర్ ట్రైనర్లు, మున్సిపల్ సిబ్బంది, ఎన్నికల విధులు నిర్వహించనున్న సిబ్బంది పాల్గొన్నారు.

## ఇసుక బుకింగ్‌పై పారదర్శకత ఉండాలి : సబ్ కలెక్టర్ వికాస్ మహతో

**- మన ఇసుక వాహనం యాప్‌పై అవగాహన సదస్సు**

**- సాంకేతిక సమస్యలుంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం**



**బోధన్, నిజామబాద్ జిల్లా, 02ఫిబ్రవరి (డీడీ9 వార్త) :** డిజిటల్ ఇసుక బుకింగ్ ప్రక్రియను మరింత పటిష్టం చేయాలని, వినియోగదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సబ్ కలెక్టర్ వికాస్ మహతో అధికారులను ఆదేశించారు. సాలూర తహశీల్దార్ కార్యాలయంలో మంగళవారం ఆయన పంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూ సిబ్బందితో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మన ఇసుక వాహనం యాప్ పనితీరును, ఆన్‌లైన్ బుకింగ్ విధానాన్ని క్షుణ్ణంగా వివరించారు. సబ్ కలెక్టర్ మాట్లాడుతూ.. ఇసుక రవాణా చేసే ప్రతి వాహనం తప్పనిసరిగా యాప్‌లో నమోదై ఉండాలని స్పష్టం చేశారు. గ్రామ స్థాయిలో సామాన్య ప్రజలకు డిజిటల్ బుకింగ్‌పై అవగాహన కల్పించాల్సిన బాధ్యత పంచాయతీ కార్యదర్శులదేనని పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ఇసుక అందాలని, రవాణా ఛార్జీల పేరుతో అదనపు వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. యాప్ వినియోగంలో ఎదురవుతున్న క్షేత్రస్థాయి ఇబ్బందులను కార్యదర్శులు సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై ఆయన స్పందిస్తూ.. యాప్‌లో ఏవైనా సాంకేతిక సమస్యలు లేదా సర్వర్ లోపాలు ఉంటే వెంటనే నివేదించాలి. వాటిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, వ్యవస్థను మరింత మెరుగుపరిచేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సాంకేతికతను వినియోగించుకుని ఇసుక సరఫరాలో జాప్యాన్ని నివారించాలని సూచించారు. ఈ సమావేశంలో తహశీల్దార్ శశి భూషణ్, ఎంపీడీఓ శ్రీనివాస్ ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఆదిలాబాద్ జిల్లాను విస్మరించిన కేంద్ర ప్రభుత్వం

- ఆర్మూర్-ఆదిలాబాద్ రైల్వే లైన్ పై ఎంపీ గేడం నగేష్ కి చిత్తశుద్ధి లేదు
- నలుగురు ఎమ్మెల్యేలను ఆదిలాబాద్ ఇచ్చిన ఒక యూనివర్సిటీ ఇవ్వలేకపోయారు
- సీసీఐ పునరుద్ధరణ, హైదరాబాద్ నాగపూర్ ఇండస్ట్రియల్ కారిడార్ ఉసేత్తని కేంద్ర బడ్జెట్
- మాటల్లో తప్ప చేతల్లో కానరాని ఆదిలాబాద్ విమానాశ్రయం
- కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి



**బోథ్ 02 ఫిబ్రవరి (డిడి9 వార్త న్యూస్ ):** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఆదిలాబాద్ జిల్లాకు తీవ్ర అన్యాయం జరిగిందని, ఆదిలాబాద్ జిల్లాకు న్యాయంగా రావలసిన విమానా శ్రయం, యూనివర్సిటీ, ఆర్మూర్ ఆదిలాబాద్ రైల్వే లైన్, హైదరాబాద్ నాగపూర్ ఇండస్ట్రియల్ కారిడార్ నిధులు, వెనుకబడిన జిల్లాలకు ఇచ్చే నిధులు, సీసీఐ పునరుద్ధరణ సంబంధించి ఏ అంశాలు చర్చకు రాకపోవడం బాధాకరమని, ఈ విషయంలో ఆదిలాబాద్ జిల్లా ఎంపీ ఎమ్మెల్యేలు పూర్తిగా విఫలమయ్యారని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల.చంటి విమర్శించారు.ఈ సందర్భంగా బోథ్ పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గొర్రె తోక బెత్తెడు అన్న చందంగా స్థానిక ఎంపీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్యేలు మాటలు తప్ప చేతల్లో అభివృద్ధిని చూపెట్టలేరని దానికి నిదర్శనమే ఈ కేంద్ర బడ్జెట్ అని పేర్కొన్నారు.ఆదిలాబాద్ జిల్లాకే కాకుండా తెలంగాణకు కూడా తీవ్ర అన్యాయం జరిగిందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ప్రతిపాదనలను పరిగణలోకి తీసుకోలేదని, కేవలం ఓట్ల రాజకీయాల కోసమే దక్షిణ భారతదేశాన్ని వాడుకుంటున్నారని ఎద్దేవా చేశారు.గ్రామీణ భారతానికి ఉతమిచ్చే వ్యవసాయ రంగానికి, ఉపాధికి నిధులు తగ్గించారని, వెనుకబడిన జిల్లాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు లేవని, పర్వతప్రాంతాల్లో నివసించే ప్రజల కోసం ప్రత్యేక రోడ్ల ప్యాకేజీ ఇవ్వవలసి ఉన్న ఇవ్వలేదని, వ్యవసాయానికి సంబంధించిన ఎరువుల ముడి సరుకుల రేట్లు పెంచుతూ తీసుకున్న నిర్ణయం రైతాంగాన్ని కుంగదిస్తుందని, పేదవారి ఆత్మగౌరవానికి సంబంధించిన ఇంటి నిర్మాణంలో కూడా నిధులు పెంచకుండా కేవలం గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నవారికి 72వేల రూపాయలు మాత్రమే ఇవ్వడం బిజెపి సంకుచిత బుద్ధికి నిదర్శనమని ఎద్దేవా చేశారు.కిసాన్ సమ్మాన్ నిధులు ఆరువేల రూపాయలు నుంచి పదివేల రూపాయలు పెంచుతామని ఉకదంపుడు ఉపన్యాసాలు ఇచ్చి బడ్జెట్లో పెంచకపోవడం హాస్యాస్పదం అన్నారు.ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ఎంపీలు ఎమ్మెల్యేలు ఈ విషయంపై మాట్లాడాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భోడ్డు గంగారెడ్డి, ఆత్మ చైర్మన్ గోర్ల రాజు యాదవ్, మాజీ ఎంపిటిసి చట్ల ఉమేష్, మార్కెట్ డైరెక్టర్ మహమ్మద్ అబ్రార్, ఆత్మా డైరెక్టర్ రహీముద్దీన్, ధన్నూర్ ఉప సర్పంచ్ కారం రవి, చమేందర్ రెడ్డి, మహమ్మద్, ఆత్రం సుశీల, ఆత్మా డైరెక్టర్ గడ్డల నారాయణ, అనిల్ అప్పు, మెరుగు నరసింహ దాసు మాజీ సర్పంచ్, ఇట్టేడి రాజు రెడ్డి, యూసుఫ్, గంగాధర్,యువ నాయకులు అచ్యుతానంద రెడ్డి, పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గర్భిణుల సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలి : జిల్లా డీఎంహెచ్ఓ రాజశ్రీ



**నిజామాబాద్ జిల్లా, 02ఫిబ్రవరి (డీడీ9 వార్త) :** కమ్మర్ పల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి రాజశ్రీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని వివిధ విభాగాలను సందర్శించి, రోగులకు అందుతున్న వైద్య సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు.తనిఖీలో భాగంగా డీఎంహెచ్ఓ ముందుగా సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించారు. అనంతరం పీహెచ్‌సీ పరిధిలో అమలవుతున్న జాతీయ ఆరోగ్య కార్యక్రమాల పురోగతిని సమీక్షించారు. ముఖ్యంగా గర్భిణులకు అందుతున్న వైద్య సేవలు, ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం, చెకప్‌ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల సిబ్బంది మర్యాదగా వ్యవహరించాలని, అత్యవసర సమయాల్లో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నిబంధనల ప్రకారం విధులు నిర్వహించని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి నరసింహ స్వామి, ఆసుపత్రి సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## శక్కర్ నగర్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా రామరాజు



**నిజామాబాద్ జిల్లా, 02ఫిబ్రవరి (డీడీ9 వార్త) :** బోధన్ మున్సిపల్ ఎన్నికల నగారా మోగడంతో రాజకీయ సమీకరణాలు వేగవంతమయ్యాయి. సోమవారం పట్టణంలోని కాంగ్రెస్ అభ్యర్థులకు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, స్థానిక ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి బీ–ఫామ్లను పంపిణీ చేశారు. ఈ క్రమంలోనే శక్కర్ నగర్ 22వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలోకి దిగుతున్న రామరాజు ఎమ్మెల్యే చేతుల మీదుగా అధికారికంగా బీ–ఫాంను అందుకున్నారు. బీ–ఫాం అందుకున్న అనంతరం రామరాజు మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసిన పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల సమస్యలే అజెండాగా, వార్డు సమగ్ర అభివృద్ధిని ఆకాంక్షిస్తూ ఎన్నికల బరిలోకి దిగుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. పార్టీ కార్యకర్తల సహకారంతో విజయం సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు.

## కల్దుర్కిలో వైభవంగా వీరభద్ర స్వామి జాతర

**– పోటాపోటీగా సాగిన కుస్తీ పోటీలు**



**బోధన్, నిజామాబాద్ జిల్లా, 02ఫిబ్రవరి (డీడీ9 వార్త) :** బోధన్ మండలం కల్దుర్కి గ్రామంలో శ్రీ వీరభద్ర స్వామి జాతర మహోత్సవాలు సోమవారం అత్యంత వైభవంగా జరిగాయి. ఏటా ఆచారంగా వస్తున్న ఈ జాతరను గ్రామ కమిటీ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. జాతరలో భాగంగా నిర్వహించిన కుస్తీ పోటీలు చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన మల్లయోధులు తమ ప్రతిభను చాటారు. గ్రామీణ క్రీడలను ప్రోత్సహించడంలో భాగంగా ప్రతి ఏటా ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు గ్రామ కమిటీ సభ్యులు తెలిపారు. స్వామివారిని దర్శించుకునేందుకు కల్దుర్కితో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తు లు భారీగా తరలివచ్చారు. ఆలయ పరిసరాలు
భక్తుల కోలాహలంతో సందడిగా మారాయి. ఈ సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు.

## పాఠశాలలో జిల్లా స్థాయి బృందం తనిఖీ



**నిజామాబాద్ జిల్లా, 02ఫిబ్రవరి (డీడీ9 వార్త) :** భీమ్‌గల్ మండల కేంద్రం సమీపంలోని బడా భీమ్‌గల్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను జిల్లా ప్యానల్ ఇన్‌స్పెక్షన్ బృందం సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేసింది. జిల్లా విద్యాశాఖ ఆదేశాల మేరకు పాఠశాలలోని విద్యా ప్రమాణాలు, బోధనా పద్ధతులను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు పాఠశాలలోనే గడిపిన బృందం సభ్యులు, రికార్డులను తనిఖీ చేయడంతో పాటు తరగతి గదులకు వెళ్లి విద్యార్థుల అభ్యసన స్థాయిని పరీక్షించారు. మూడో తరగతి విద్యార్థులకు ఆంగ్ల భాషపై ఉన్న పట్టును పరిశీలించి, వారికి ఫోనోలాజికల్ అంశాలపై అవగాహన కల్పించారు. పదాల ఉచ్చారణ, శబ్దాల గుర్తింపుపై విద్యార్థులకు మెళకువలు నేర్పించారు. విద్యార్థుల విద్యా ప్రగతిని మెరుగుపరిచేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఉపాధ్యాయులతో బృందం సభ్యులు చర్చించారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. పాఠశాల నిర్వహణ, మధ్యాహ్న భోజనం మరియు ఇతర వసతులపై అధికారుల బృందం సంతృప్తి వ్యక్తం చేసింది.

## 4 గ్రహాల కలయికతో ఈ రాశులకు అద్భుతమైన ధనయోగం



ఫిబ్రవరి నెలలో కీలకమైన నాలుగు గ్రహాలు ఒకే రాశిలో కలుసుకుంటున్నాయి. దీనివల్ల కొన్ని రాశులవారికి అద్భుతంగా కలిసిరా ను ంది. వారికి అసాధారణమైన యోగం పట్టుకుంటోంది. ఒకరకంగా ఆయా రాశులవారు జాక్ పాట్ కొట్టినట్లేనని జ్యోతిష్య పండితులు తెలియజేస్తున్నారు. 3వ తేదీన బుధుడు కుంభరాశిలోకి, 6వ తేదీన శుక్రుడు, 13వ తేదీన సూర్యుడు, 23వ తేదీన కుజుడు కుంభరాశిలోకి ప్రవేశిస్తారు. దీనికి అధిపతి శనిదేవుడు. ఇలా ఈ నాలుగు గ్రహాలు కుంభరాశిలో కలుసుకోవడంతో చతుర్గ్రాహి యోగం ఏర్పడుతోంది. ఆర్థికంగా మంచి ప్రయోజనాలు దక్కించుకుంటారు.
మేష రాశిఉద్యోగులకు పదోన్నతి ఉంది. వారికి మంచి ఆర్థిక లాభాలు కూడా ఉన్నాయి. ఆధ్యాత్మిక పరమైన కార్యకలాపాలపై ఆసక్తి పెరుగుతుంది. కొత్తగా ఆదాయ వనరులు దొరుకుతాయి. వ్యాపారాన్ని ప్రారంభించాలని ఎదురుచూసేవారికి ఇది మంచి సమయం.కన్యా రాశిఉద్యోగులకు వారి కార్యాలయాల్లో మంచి ప్రయోజనాలు దక్కుతాయి. అంతేకాకుండా ఆకస్మికంగా ఆర్థిక లాభాలుంటాయి. ఆర్థిక పరిస్థితిని బలోపేతం చేయడంవల్ల సమాజంలో మంచిపేరు దక్కించుకుంటారు. దాంపత్య జీవితంలో ఆనందం వెల్లివిరుస్తుంది.మిథున రాశిశుభవార్తలు చెవిన పడతాయి. విద్యారంగంలో సానుకూల ఫలితాలుంటాయి. స్టాక్ మార్కెట్ లో పెట్టుబడి పెట్టడానికి ఎదురుచూసేవారికి ఇది చాలా అనువైన సమయం. వ్యాపారస్తులకు మంచి లాభాలున్నాయి. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు తలుపు తడతాయి.
కుంభ రాశిఆర్థికంగా మీ పరిస్థితి బలపడుతోంది. వ్యక్తిగత ఖర్చులు, అవస రాలను చాలా సులభంగా తీర్చుకోగ లుగుతారు. పోటీ పరీక్షలకు సిద్ధపడే విద్యా ర్థులు విజయం సాధిస్తారు. గతంలోకంటే ఇప్పు డు ఆర్థికంగా బలపడతారు.
కుటుం బంతో కలిసి పుణ్యక్షేత్రాలను సందర్శిస్తారు.

## 18ఏళ్ళ తర్వాత కుంభరాశిలో శుక్ర రాహువుల కలయిక.. లక్కంటే వీరిదే



వేద జ్యోతిష్య శాస్త్రంలో త్వరలో కుంభ రాశిలో రాహువు మరియు శుక్రుల కలయిక ఏర్పడబోతోంది. శని పాలించే కుంభరాశిలో రాహువు మరియు శుక్రుల కలయిక 18సంవత్సరాల తర్వాత జరుగుతుంది. ఈ కలయిక కొన్ని రాశులకు మంచి రోజులను తీసుకువస్తుంది .ఆయా రాశులవారు కొత్త ఉద్యోగంతో పాటు, ఊహించని విధంగా లాటరీలలో అదృష్టాన్ని పొందుతారు. మరి ఫిబ్రవరి 6వ తేదీన కుంభరాశిలో రాహు శుక్రుల కలయికతో సానుకూలఫలితాలను పొందే రాశులను గురించి తెలుసుకుందాం.మేషరాశిమేష రాశి జాతకులకు శుక్రుడు మరియు రాహువుల కలయిక సానుకూల ఫలితాలను ఇస్తుంది. ఈ రాశిలో 11వ ఇంట్లో వీరి కలయిక జరుగుతుంది. ఈ సమయంలో మేషరాశి జాతకులు నూతన ఆదాయ మార్గాలను కనుగొంటారు. వ్యాపార వేత్తలు పెద్ద వ్యాపార ఒప్పందాలను చేసుకుంటారు. ఇంపోర్ట్, ఎక్స్పోర్ట్ వ్యాపారాలు చేసేవారు గణనీయమైన లాభాలను పొందుతారు. స్టాక్ మార్కెట్ లోనూ, లాటరీల లోను పెట్టుబడులు పెట్టిన వారు ఆ పెట్టుబడుల నుండి ప్రయోజనాలను పొందుతారు.వృశ్చిక రాశి
శుక్రుడు మరియు రాహువుల కలయిక వృశ్చిక రాశి జాతకులకు అదృష్టాన్ని ఇస్తుంది. వృశ్చిక రాశి లో నాలుగవ ఇంట్లో వీరి కలయిక జరుగుతుంది. ఈ సమయంలో వృశ్చిక రాశి జాతకులు భౌతిక సుఖాలను అనుభవిస్తారు. ఆస్తులను, వాహనాలను కొనుగోలు చేస్తారు. విలాసవంతమైన వస్తువులు కొంటారు. అత్తమామలతో సంబంధాలు బలపడతాయి. ఇది వృశ్చిక రాశి వారికి సానుకూలతను ఇచ్చే సమయం.మకర రాశి18 సంవత్సరాల తర్వాత రాహువు మరియు శుక్రుల కలయిక మకర రాశి జాతకులకు సానుకూలతలను ఇస్తుంది. ఈ కలయిక మకర రాశిలో సంపద మరియు వాక్కు గృహంలో జరుగుతుంది. దీనివలన మకర రాశి వారు ఊహించని ఆర్థిక లాభాలను పొందుతారు.

## ఖాళీ కడుపుతో ఈ వాటర్ తీసుకుంటే చాలు.. క్లీన్



ధనియా/కొత్తిమీర వాటర్ జీర్ణవ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు, బరువు తగ్గడానికి దోహదపడుతుంది. శరీరంలోని విష పదార్థాలను బయటకు పంపడంలోనూ ఇది ప్రభావవంతంగా పనిచేస్తుంది. ఈ పానీయాన్ని ఎంతకాలం వాడాలి అనే సంశయం చాలామందిలో ఉంది. ఈ వివరాలను ఇప్పుడు తెలుసు కుందాం. ఖాళీ కడుపుతో తీసుకోవడం వల్ల మరింత ప్రభావం చూపుతుంది ధనియా వాటర్.ధనియాల నీటిని తయారుచేయడం సులభం. వాటిని నీటిలో నానబెట్టి లేదా మరిగించి, ఆపై వడకట్టడం ద్వారా దీన్ని తయారు చేసుకోవచ్చు. ఈ పానీయం అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. ధనియాల నీటిలో పొటాషియం, యాంటీఆక్సిడెంట్లు, ఫైబర్, ఫ్లేవనాయిడ్లు, విటమిన్ సీ, కే, ఐరన్ వంటి పోషకాలు ఉన్నాయి. ఇవన్నీ జీర్ణక్రియను మెరుగుపరచి, శరీరంలో మంటను తగ్గించడంలో సహాయపడతాయి.
ధనియాల నీటిని ఎంతకాలం తాగాలి అనే విషయంపై నిపుణులు సూచనలు చేశారు. జీర్ణవ్యవస్థను పటిష్టం చేసుకోవడానికి లేదా గ్యాస్ట్రిక్ సమస్యలు, కడుపు ఉబ్బరం తగ్గించుకోవడానికి ఈ పానీయాన్ని రెండు వారాల పాటు నిరంతరాయంగా సేవించవచ్చు. బరువు తగ్గించుకోవడానికి లేదా జీవక్రియను మెరుగుపరచుకోవడానికి కొత్తిమీర నీటిని ఉపయోగిస్తుంటే, ఒక నెల పాటు నిరంతరంగా తాగాలి. 15 రోజులు లేదా ఒక నెల వాడిన తర్వాత ఒక వారం విరామం తీసుకోవడం వల్ల శరీరం ఒకే పోషకంపై ఆధారపడదు.ఆయుర్వేదం ప్రకారం, ధనియా/కొత్తిమీర సాధారణంగా ప్రయోజనకరమైనది, పెద్దగా దుష్ప్రభావాలు ఉండవు. దీనిని అతిగా సేవించడం వల్ల కొన్ని ప్రతికూలతలు తలెత్తవచ్చు. ముఖ్యంగా, అధిక మోతాదులో చాలా రోజుల పాటు తీసుకుంటే రక్తంలో చక్కెర స్థాయిలు గణనీయంగా తగ్గే ప్రమాదం ఉంటుంది. తక్కువ రక్తపోటు ఉన్నవారు కొత్తిమీర నీరు తాగితే మైకం రావచ్చు. కొత్తిమీర అలర్జీ ఉన్నవారు ఈ పానీయం తాగకుండా ఉండాలి. కాబట్టి, దీన్ని నిరంతరం కాకుండా, మధ్యమధ్యలో విరామాలిస్తూ తాగడం మంచిదని నిపుణులు సిఫార్సు చేస్తున్నారు.
ఈ వాటర్ ను ఇలా తయారుచేయాలంటే– ముందుగా ఒక టీస్పూన్ ధనియాలను ఒక గ్లాసు నీటిలో రాత్రంతా నానబెట్టాలి. ఉదయం ఆ నీటిని గింజలతో సహా 5-7 నిమిషాల పాటు మరిగించి, వడకట్టాలి. కొద్దిగా చల్లారిన తర్వాత దానిని తాగవచ్చు. మంచి ఫలితాల కోసం కొత్తిమీర నీటిని ఉదయం ఖాళీ కడుపుతో తాగడం శ్రేయస్కరం. దీనివల్ల అందులోని క్రియాశీల సమ్మేళనాలు శరీరానికి బాగా అందుతాయి. గరిష్ట ప్రయోజనాలు చేకూరుతాయి.

## స్ట్రాంగ్ రూమ్‌ల భద్రతపై రాజీ వద్దు : అదనపు కలెక్టర్ అంకిత్



**బోధన్, నిజామబాద్ జిల్లా, 02ఫిబ్రవరి (డీడీ9 వార్త) :** మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా బోధన్ పట్టణంలోని విజయ మేరీ పాఠశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌లను సోమవారం అదనపు కలెక్టర్ అంకిత్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సబ్ కలెక్టర్ వికాస్ మహతోతో కలిసి ఆయన స్ట్రాంగ్ రూమ్‌ల భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. ఎన్నికల ప్రక్రియలో స్ట్రాంగ్ రూమ్‌ల నిర్వహణ అత్యంత కీలకమని, ఇక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద సీసీటీవీ కెమెరాల నిరంతర పర్యవేక్షణ ఉండాలని, సీలింగ్ విధానంలో నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని అధికారులకు సూచించారు. అనంతరం సబ్ కలెక్టర్ వికాస్ మహతో మాట్లాడుతూ..
ఎన్నికల విధుల్లో ఉండే సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, భద్రత విషయంలో రాజీ పడకూడదని స్పష్టం చేశారు. పాఠశాల ప్రాంగణంలో కల్పించిన మౌలిక వసతులను వారు తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో తహ సీల్దార్ విట్టల్, మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ, రెవెన్యూ మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## సులేమాన్‌నగర్‌లో పశు వైద్య శిబిరం



**బోధన్, నిజామబాద్ జిల్లా, 02ఫిబ్రవరి (డీడీ9 వార్త) :** రుద్రూర్ మండలంలోని సులేమాన్‌నగర్ గ్రామంలో సోమవారం ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. కోరుట్ల పశు వైద్య కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ విభాగం, బోధన్ లయన్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ శిబిరంలో గ్రామంలోని పాడి పశువులకు వైద్య నిపుణులు పలు రకాల పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. పశువులకు సోకే చర్మ వ్యాధులు, ఇతర ఆరోగ్య సమస్యలపై పశువైద్యులు ప్రత్యేక దృష్టి సారించారు. వ్యాధి నిర్ధారణలో భాగంగా పశువుల పేడ పరీక్షలు నిర్వహించి, వాటికి తగిన చికిత్సలు సూచించారు.
ఈ సందర్భంగా ఎన్‌ఎస్‌ఎస్ అది కారి శ్రీనివాస్ మాట్లాడుతూ.. పాడి రైతులు తమ పశువుల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉం డా లని, ఇలాంటి శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శిబిరంలో వెటర్నరీ డా క్ట ర్ సంతోష్, వైద్య నిపుణులు గోపాలకృష్ణ, మల్లేష్, లయన్స్ క్లబ్ ప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కత్తులతో బెదిరింపు.. రెండు తులాల గొలుసు దోపిడీ



**బోధన్, నిజామబాద్ జిల్లా, 02ఫిబ్రవరి (డీడీ9 వార్త) :** నవీపేట్ మండలం ఫకీరాబాద్ గ్రామంలో ఆదివారం అర్ధరాత్రి దొంగలు బీభత్సం సృష్టించారు. ఒంటరిగా ఉన్న మహిళను కత్తులతో బెదిరించి ఆమె మెడలోని బంగారు గొలుసును ఎత్తుకెళ్లిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. గ్రామానికి చెందిన ఓ మహిళ అర్ధరాత్రి సమయంలో కాలకృత్యాల కోసం బయటకు రాగా, అప్పటికే అక్కడ మాటు వేసిన ఇద్దరు గుర్తుతెలియని దుండగులు ఆమెపై దాడికి దిగారు. కత్తులు చూపి నోరు మెదపకుండా బెదిరించారు. ఆపై ఆమె మెడలో ఉన్న సుమారు రెండు తులాల బంగారు గొలుసును బలవంతంగా లాక్కొని చీకట్లోకి పరారయ్యారు. బాధితురాలు తేరుకుని కేకలు వేసేలోపే దొంగలు అదృశ్యమయ్యారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు నవీపేట్ ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ ఘటనతో ఫకీరాబాద్ గ్రామస్థులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. పోలీసులు రాత్రిపూట గస్తీ పెంచాలని కోరుతున్నారు.

## వైభవంగా నరసింహుడి చక్రస్నానం

**– జానకంపేటలో ముగిసిన బ్రహ్మోత్సవాలు**





**బోధన్, నిజామబాద్ జిల్లా, 02ఫిబ్రవరి (డీడీ9 వార్త) :** ఎడపల్లి మండలం జానకంపేట్ శివారులో కొలువైన పుణ్య క్షేత్రం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు సోమవారం చక్రస్నానంతో కనులపండువగా ముగిశాయి. ఉత్సవాల్లో అత్యంత కీలకమైన ఘట్టమైన చక్రస్నాన వేడుకను ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయ ప్రాంగణంలోని చారిత్రక అష్టముఖి పుష్కరిణి వద్ద స్వామివారి సుదర్శన చక్రానికి విశేష స్నాన ఘట్టాన్ని నిర్వహించారు. మంగళవాయిద్యాలు, వేద మంత్రోచ్చారణల మధ్య చక్రస్నానం జరు గుతున్న సమయంలో భక్తులు పెద్ద ఎత్తున గోవింద నామస్మరణ చేశారు. చక్రస్నానం వల్ల పుష్క రిణి నీటిలో దైవిక శక్తి నిక్షిప్తమవుతుందని, ఆ సమయంలో కోనేరులో స్నానమాచరిస్తే పాపాలు తొలగి శుభ ఫలితాలు కలుగుతాయని భక్తుల విశ్వాసం. చక్రస్నానం అనంతరం స్వామివారికి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఉత్సవాల ముగింపు సందర్భంగా భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, పరిసర ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## జైలర్-2లో షారూఖ్ ఖాన్

తమిళ సూపర్ స్టార్ రజినీకాంత్ కాంపౌండ్ నుంచి రాబోతున్న మోస్ట్ అవెయిటెడ్ క్రేజీ సీక్వెల్ జైలర్ 2. తలైవా టైటిల్ రోల్‌లో నటిస్తోన్న ఈ చిత్రానికి కోలీవుడ్ డైరెక్టర్ నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వం వహిస్తున్నాడు. సీక్వెల్‌లో శివరాజ్‌కుమార్, మోహన్ లాల్ పాత్రలు రిపీట్ కానున్నాయని ఇప్పటికే వార్తలు వచ్చాయి. మరోవైపు తాజాగా బాలీవుడ్ బాద్ షా షారుక్ ఖాన్ ఇందులో కీలక పాత్రలో నటిస్తున్నాడని అప్‌డేట్ కూడా వచ్చింది. కాగా దీనిపై అఫీషియల్ న్యూస్ అభిమానుల్లో జోష్ నింపుతోంది. జైలర్ 2 నెక్ట్స్ షెడ్యూల్ ముంబైలో జరుగనుంది. తాజా సమాచారం ప్రకారం వచ్చే వారం షురూ కానున్న ఈ షెడ్యూల్‌లో షారుక్ ఖాన్ జాయిన్ అవ్వబోతున్నాడు. ఈ షెడ్యూల్‌లో షారుక్‌ఖాన్‌పై వచ్చే కీలక సన్నివేశాలను చిత్రీకరించనున్నట్టు ఇన్‌సైడ్ టాక్. మొత్తానికి నెల్సన్ దిలీప్ కుమార్ షారుక్ ఖాన్‌ను ఎలాంటి స్పెషల్ రోల్‌లో చూపించబోతున్నాడు.. తలైవా, షారుక్ ఖాన్ కాంబోలో సీన్లుంటాయా..? అన్నది తెలియాల్సి ఉంది. సిల్వర్ స్క్రీన్‌పై ఇద్దరు స్టార్ యాక్టర్లను చూసేందుకు ఎక్జయిటింగ్‌గా ఎదురుచూస్తున్నారు మూవీ లవర్స్, అభిమానులు. జైలర్ 2ను 2026 జూన్ 12న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేసేందుకు ప్లాన్ చేస్తున్నామని ఇప్పటికే రజినీకాంత్ క్లారిటీ కూడా ఇచ్చాడని తెలిసిందే. సీక్వెల్‌లో బాలీవుడ్ భామ విద్యాబాలన్‌తోపాటు కోలీవుడ యాక్టర్ సంతానం కీలక పాత్రల్లో నటిస్తున్నారని తెలుస్తుండగా.. మరి రాబోయే రోజుల్లో ఈ స్టార్ యాక్టర్లపై అఫీషియల్ అప్‌డేట్ ఏమైనా ఇస్తారేమో చూడాలి. జైలర్ ఫస్ట్ పార్టులో రమ్యకృష్ణ, వినాయకన్, వసంత్ రవి, మోహన్ లాల్, శివరాజ్ కుమార్, తమన్నా కీలక పాత్రల్లో నటించారని తెలిసిందే. సీక్వెల్‌లో ఎవరెవరుండబోతున్నారన్నదానిపై మేకర్స్ అధికారికంగా ప్రకటించాల్సి ఉంది.

## అతడి ప్రవర్తన చూసి దూరం పెట్టాను

### మాజీ ప్రియుడి గురించి మృణాల్ కామెంట్స్



కొన్ని రోజులుగా ప్రేమ, పెళ్లి అంశాల్లో వరుసగా వార్తల్లో ఉంటున్నారు నటి మృణాల్ ఠాకూర్. తాజాగా ఆమె తన మాజీ ప్రేమికుడి గురించి చెప్పి మరోసారి నెట్టింట వైరల్‌గా మారారు. అతడితో బంధం ముగిసిపోయినందుకు తానేమీ బాధ పడలేదని తెలిపారు. ఆమె నటించిన తాజా చిత్రం 'దో దీవానే శహర్ మే' ఫిబ్రవరి 20న ప్రేక్షకుల ముందుకురానుంది. దీని ప్రచారంలో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో తన మాజీ ప్రేమికుడి గురించి ప్రస్తావించారు. నాకు దూకుడు ఎక్కువని నాతో ఉండలేనని బ్రేకప్ చెప్పాడు. నేను యాక్టింగ్ చేయడం కూడా తనకు నచ్చలేదు. విడిపోవడానికి అది కూడా ఓ కారణం. బ్రేకప్ చెప్పినందుకు నేనేం బాధపడలేదు. తన మనస్తత్వం గురించి జాలి పడ్డాను. అలాంటి వాళ్లతో కొనసాగడం కూడా కష్టమే. అందుకే విడిపోయాం. అలాంటివాళ్లతో ఉంటే భవిష్యత్తులో పిల్లలు కూడా అదే భావనలతో పెరుగుతారు. అది నాకు ఇష్టం లేదని మృణాల్ తెలిపారు. కొన్ని నెలలుగా మృణాల్ డేటింగ్ వార్తలు సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారిన విషయం తెలిసిందే. నటుడు ధనుష్ తో ఆమె రిలేషన్‌లో ఉన్నట్లు ప్రచారం జరిగింది. ధనుష్ తనకు మంచి స్నేహితుడంటూ ఆ ప్రచారాన్ని మృణాల్ ఖండించారు. తర్వాత టీమ్‌ఇండియా స్టార్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ తో ఆమె డేటింగ్‌లో ఉన్నట్లు వార్తలు వచ్చాయి. వీటిపై స్పందిస్తూ.. 'ఇలాంటి రూమర్స్ వినడానికి కూడా హాస్యాస్పదంగా ఉంటాయి. వాళ్లు వార్తలు సృష్టిస్తుంటారు. వాటిని చూసి నేను నవ్వుకుంటాను. ఫ్రీ పీఆర్ స్టంట్స్ ఇవి' అంటూ వాటికి చెక్ పెట్టారు.

## ముసి ముసి నవ్వులతో స్పెషల్ అట్రాక్షన్ గా నిలిచిన ఫరియా అబ్దుల్లా!



ఏ హీరోయిన్ అయినా సరే ఒక మంచి పాత్ర దొరికితే ఆ పాత్రకు తగ్గ కంటెంట్ పడింది అంటే.. ఇక తమ టాలెంట్ తో రెచ్చిపోతారు అనడంలో సందేహం లేదు. ఇప్పటికే ఎంతోమంది అలా మంచి మంచి పాత్రలతో ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకొని ఇప్పుడు స్టార్ స్టేటస్ ను సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. అందులో భాగంగానే ఒకప్పుడు తన గ్లామర్ తో అందాలతో ప్రేక్షకులను ఉర్రూతలూగించిన చిట్టి అలియాస్ ఫరియా అబ్దుల్లాకు ఇప్పుడు సరైన క్యారెక్టర్ లభించింది అనే వార్తలు వినిపిస్తున్నాయి

జాతి రత్నాలు సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన ఈమె తన నటన కంటే కూడా తన హైట్ తోనే అందరి దృష్టిలో పడింది. ముఖ్యంగా ప్రభాస్, మహేష్ బాబు లాంటి హీరోలు అయితేనే ఈమెకు సెట్ అవుతారనే కామెంట్లు కూడా వ్యక్తమయ్యాయి. దీనికి తోడు ఇటీవల విశ్వక్ సేన్ కూడా సిజి ఇంకా డెవలప్ అయితే ఆమెతో సినిమా చేస్తానని చెప్పి అందరిని ఆశ్చర్యపరిచారు. అలాంటి ఫరియా అబ్దుల్లా తనకంటూ ఒక ఇమేజ్ దక్కించుకోవడానికి ఎంతో ప్రయత్నం చేసింది. అయితే అందుకు తగ్గట్టుగా అవకాశాలైతే రాలేదు. ముఖ్యంగా కొన్ని సినిమాలలో స్పెషల్ సాంగ్స్ కూడా చేసి ఆకట్టుకుంది ఫరియా అబ్దుల్లా. కానీ ఎట్టకేలకు ఆమె కష్టాన్ని దర్శక నిర్మాతలు గమనించినట్టు ఉన్నారు. అందుకే ఆమెకు తిరువీర్ హీరోగా నటిస్తున్న భగవంతుడు సినిమాలో స్పెషల్ రోల్ ఇచ్చి ఆమె నటనను బయటకు తీసే ప్రయత్నం చేస్తున్నారని చెప్పాలి. ఇందులో తొలిసారి పల్లెటూరి అమ్మాయి పాత్రలో నటించడమే కాకుండా తన అద్భుతమైన నటనతో ప్రేక్షకులను మెప్పించబోతోంది అంటూ మేకర్స్ స్పష్టం చేశారు. ఎప్పుడు చిట్టిపొట్టి బట్టలతో గ్లామర్ టచ్ ఇస్తూ యువతను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్న చిట్టి.. ఈ సినిమాలో లంగా ఓణీతోనే కాదు తన నటనతో కూడా మెప్పిస్తానని చెబుతోంది మరి భగవంతుడు సినిమా చిట్టికి ఎలాంటి సక్సెస్ అందిస్తుందో చూడాలి.

## కొత్త తారలతో మ్యాడ్-3 చిత్రీకరణ




టాలీవుడ్‌లో యూత్‌ఫుల్ కామెడీ ఎంటర్‌టైనర్‌లుగా భారీ విజయాలను అందుకున్న 'మ్యాడ్', 'మ్యాడ్ 2' చిత్రాలు బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్లుగా నిలిచిన విషయం తెలిసిందే. దర్శకుడు కళ్యాణ్ శంకర్ తెరకెక్కించిన ఈ రెండు చిత్రాలు యువతను విపరీతంగా ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా ఫన్, ఫ్రెండ్‌షిప్, కాలేజ్ బ్యాక్‌డ్రాప్‌తో సాగిన ఈ సిరీస్‌కు ప్రత్యేకమైన ఫ్యాన్ బేస్ ఏర్పడింది. నార్నె నవీన్, రామ్ నితిన్, సంగీత్ శోభన్ హీరోలుగా నటించి మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ఇప్పుడు ఈ సక్సెస్‌ఫుల్ ఫ్రాంచైజీకి కొనసాగింపుగా 'మ్యాడ్ 3' ను తెరపైకి తీసుకురావడానికి మేకర్స్ సిద్ధమవుతున్నారు. ఇప్పటికే ఈ ప్రాజెక్ట్‌ను అధికారికంగా ప్రకటించిన నిర్మాతలు, ఈసారి కొత్త కాన్సెప్ట్‌తో పాటు కొత్త కాస్టింగ్‌ను కూడా పరిచయం చేయాలని భావిస్తున్నట్లు ఇండస్ట్రీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. గత చిత్రాల్లో కనిపించిన హీరోల స్థానంలో ఈసారి కొత్త యువ నటులను తీసుకొస్తున్నట్లు సమాచారం. ఈ కొత్త కాస్టింగ్‌లో భాగంగా 'లిటిల్ హార్ట్స్' ఫేమ్ జేయ్ కృష్ణ, 'కోర్ట్' ఫేమ్ హర్ష్ రోషన్ పేర్లు వినిపిస్తున్నాయి. యంగ్ టాలెంట్‌ను ప్రోత్సహిస్తూ ఫ్రెష్ ఫేస్‌లతో ఈ చిత్రాన్ని రూపొందించాలన్న ఆలోచనలో మేకర్స్ ఉన్నట్లు తెలుస్తోంది. ఇదే సమయంలో సినిమాకు 'మ్యాడ్ జూనియర్స్' అనే టైటిల్‌ను ఫిక్స్ చేయాలనే నిర్ణయానికి వచ్చినట్లు ఫిల్మ్‌నగర్‌లో ప్రచారం జరుగుతోంది. టైటిల్ ద్వారా కూడా ఈ చిత్రం కొత్త తరం యువత కథగా ఉండబోతుందనే సంకేతాలు ఇస్తున్నట్లు తెలుస్తోంది. ఇక ఈ మూవీ షూటింగ్ ఇప్పటికే ప్రారంభమైనట్లు సమాచారం. త్వరలోనే ఫస్ట్ లుక్, టీజర్ వంటి అప్డేట్స్ విడుదల చేసే అవకాశముంది. హాస్యం, ఫ్రెండ్‌షిప్, కాలేజ్ లైఫ్ ఎలిమెంట్స్‌తో ఈ చిత్రం రూపొందనుందని అంచనా వేస్తున్నారు. ఈ ప్రాజెక్ట్‌ను ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు.

## 'పాంచాలి పంచభర్తృక' సినిమా టీజర్ ఆవిష్కరించిన మంత్రి కోమటిరెడ్డి

సీనియర్ నటుడు రాజేంద్రప్రసాద్ ప్రధాన పాత్రలో నటిస్తున్న "పాంచాలి పంచభర్తృక" సినిమా టీజర్‌ను తెలంగాణ సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆవిష్కరించారు. హైదరాబాద్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి మాట్లాడుతూ, హాస్యం ఒక మంచి ఔషధం లాంటిదని, అపహాస్యం కాకుండా ఆరోగ్యకరమైన హాస్యంతో ప్రేక్షకులను అలరించే ప్రయత్నం చేయడాన్ని అభినందించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడూ సినీ పరిశ్రమ అభివృద్ధికి, సినిమా కార్మికుల సంక్షేమానికి అండగా



ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. చిత్ర నిర్మాణ బృందానికి మంత్రి తన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

ఈ చిత్రానికి గంగ సప్తశిఖర రచన మరియు దర్శకత్వం వహిస్తున్నారు. వెంకట దుగ్గిరెడ్డి (యూఎస్ఏ) నిర్మాతగా, శ్రీకాంత్ సెట్టివారి, సాయినాథ్ మన్యం సహ నిర్మాతలుగా... రాయల్ థ్రోన్ ప్రొడక్షన్స్, ఓం సాయి రామ్ ఆర్ట్స్ బ్యానర్లపై తెరకెక్కుతోంది.

ఈ చిత్రంలో రాజేంద్రప్రసాద్‌తో పాటు రోల్ రైడా, జెమినీ సురేష్, పృథ్వీరాజ్, శ్రీకాంత్ అయ్యంగార్, సరీహ్ ఫర్, రూపలక్ష్మి, రాజ్ పవన్, రవి రెడ్డి, జబర్దస్త్ నవీన్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. బాబీ కేఎస్ఆర్ కథ అందించగా, రాజ్ పవన్ స్క్రీన్‌ప్లే సమకూర్చారు. మహేశ్ నారాయణ, బిషేక్ సంగీతం అందిస్తుండగా, కెవి ప్రసాద్ సినిమాటోగ్రాఫర్‌గా, జానీ బాషా ఎడిటర్‌గా వ్యవహరిస్తున్నారు.

## ఓటిటిలో ట్రెండ్ అవుతున్న శంబాలా



ఆది సాయికుమార్ నటించిన మిస్టిల్ థ్రిల్లర్ మూవీ 'శంబాల'. గతేడాది చివర్లో విడుదలైన ఈ సినిమా జనవరి 22న ఆహా వేదికగా ఓటీటీలోకి అందుబాటులోకి వచ్చింది. తాజాగా ఈ చిత్రం ఓటీటీలో రికార్డు సృష్టించింది. 10 రోజుల్లో 100 మిలియన్ స్ట్రీమింగ్ మినిట్స్ దాటి అత్యధికంగా వీక్షించిన చిత్రాల్లో ఒకటిగా నిలిచింది. ఈ విషయాన్ని తెలియజేస్తూ.. ప్రేక్షకులకు చిత్రబృందం కృతజ్ఞతలు తెలిపింది. యుగంధర్ ముని దర్శకత్వం వహించిన ఈ సినిమాలో అర్చన అయ్యర్ హీరోయిన్. కథేంటంటే..: 1980వ దశకం నేపథ్యంలో సాగే కథ ఇది. వెయ్యేళ్ల చరిత్ర ఉన్న ఓ ఊరు శంబాల. అక్కడ ఆకాశం నుంచి ఓ ఉల్క పడుతుంది. అప్పటినుంచి ఊరిలో అనూహ్యామైన సంఘటనలు జరగడం మొదలవుతాయి. ఉన్నట్టుండి ఎవరో ఒకరు విచిత్రంగా ప్రవర్తిస్తూ హత్యలు చేస్తారు, ఆత్మహత్యలకు పాల్పడతారు. దాంతో బండ భూతం ఆవహించిందంటూ ఊరి జనం భయంతో వణికిపోతుంటారు. మూఢ నమ్మకాలు రాజ్యమేలుతాయి. ఆ రహస్యాలను ఛేదించేందుకు ప్రభుత్వం విక్రమ్ (ఆది సాయి కుమార్) అనే యువ శాస్త్రవేత్తని ఆ గ్రామానికి పంపిస్తుంది. సైన్స్‌నే నమ్ముకుని విధులు నిర్వర్తించే విక్రమ్ ఆ ఊళ్లో జరుగుతున్న సంఘటనల వెనక రహస్యాల్ని ఛేదించాడా? ఆ ఊరిలో కనిపించిన దేవి (అర్చన అయ్యర్) ఎవరు? విక్రమ్ నమ్ముకున్న సైన్స్‌కీ, ఊరి చరిత్ర వెనకున్న శాస్త్రానికి మధ్య సంఘర్షణ ఎలా సాగిందన్నది మిగతా కథ.